1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం డిసెంబర్ 21, 2024
www.navatelangana.com



కొత్త డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద 200 అడుగుల రహదారిని మార్పు చేయడానికి ఇచ్చిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రద్దుచేసి, పాత మాస్టర్ ప్లాన్ 2041ని అమలు చేయాలని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని 200 అడుగుల రహదారి వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏనుమాముల మార్కెట్ పరిసర ప్రాంత ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలను మార్చుకోకపోతే ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని హెచ్చరించారు. మాస్టర్ ప్లాన్ 2041కి కాంగ్రెస్ ప్రభుత్వమే అనుమతులు ఇచ్చిందని గుర్తు చేశారు. కాని ఇప్పుడు కొంతమంది స్థానిక నాయకుల ఆస్తులకు ఇబ్బంది కలుగకుండా కొత్త పథకానికి తెరలేపారని మండిపడ్డారు. కొంతమంది స్థలాలను కాపాడుకోడానికే కొత్త జీవోలను సష్టించి ప్రజలకు ఇబ్బంది కల్పించాలని చూస్తే తాము చూస్తూ ఊరుకోమన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని లేనిఎడల రానున్న రోజుల్లో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని నరేందర్ అన్నారు. అనంతరం కొత్త నోటిఫికేషన్ కు వ్యతిరేకంగా ప్రభుత్వ కార్యదర్శి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ వారికి మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, రైతు సమన్వయ కమిటీ జిల్లా మాజీ అధ్యక్షురాలు ఎల్లావుల లలిత కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరి రాజశేఖర్, గంద్రాతి భాస్కర్, పత్రి రాజా పోశాలు, జంగం రాజు, గంధం గోవింద్, డివిజన్ నాయకులు పున్నం ప్రభాకర్, వీరచారి, బొల్లె సాంబయ్య, రంగరాజు విజయ, ఎండీ.జావీద్, ఎండీ.సలీం, ఫిరోజ్, అంకెశ్వరపు సతీష్, కొత్తపల్లి అనిల్, సునిల్, పస్తం రాజేష్, చెరుకు హరిబాబు, రాపర్తి శ్రీనివాస్, ఆడెపు అశోక్, గంద్రాతి నవీన్, అశోకచారి, ప్రభావతి, రాజమణి, అన్నపూర్ణ, వనజ, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై అక్రమ కేసులు చెల్లవు..

కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ధ్వంసం..

ధైర్యం ఉంటే నియోజవర్గ అభివృద్ధిపై చర్చ పెట్టాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ -నర్సంపేట

కేటీఆర్‌పై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు చెల్లవని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమాన్ని మరిచి బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు నమోదు చేసి జైల్లోకి పంపించాలని కుటిల ప్రయత్నం చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమతమవుతుంటే పరిపాలనను గాలికొదిలేసి కుట్ర రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ వ్యతిరేకుల ఎజెండాతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఫార్ములా ఈ- రేస్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం ఇది దేశ ప్రతిష్టను దెబ్బ తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రేస్ ఫార్ములా అంశంపైన అసెంబ్లీలో చర్చకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ ఎందుకు భయపడుతుందని ప్రశ్నించారు. ఓటుకు నోటుతో పట్ట పగలు దొరికిన దొంగ రేవంత్ అని, కుట్రపూరితంగా కక్షతో ఎన్ని అక్రమ కేసులు పెట్టినా న్యాయపరంగా బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని దుయ్యబట్టారు. నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన ఎమ్మెల్యే సంవత్సర కాలంలో తెచ్చిన నిధులు జీరో గుండు సున్న. బీఆర్ఎస్ ప్రభుత్వం నేను ఎమ్మెల్యేగా తెచ్చిన అభివృద్ధి నిధులను, పనులను ఆపివేసి టెండర్లను రద్దు చేశారన్నారు. గెలిచిన ఎమ్మెల్యే కాంట్రాక్టర్‌గా కొత్తగా టెండర్లు వేసి నేను తెచ్చిన నిధులనే అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. టీయూ ఎఫ్ఐడీసీ నుండి తెచ్చిన రూ. 50 కోట్ల నిధులపై తప్పుడు ప్రచారం చేసి కోర్టుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు నేడు ఏ మొఖంతో అదే నిధులతో అభివృద్ధి చేస్తున్నారని ప్రశ్నించారు. రూ.6 కోట్ల నిధులతో నిర్మించిన పాకాల ఆడిటోరియంను ఎందుకు ప్రారంభించడం లేదని చెప్పాలన్నారు. మరో ఆరు కోట్లతో మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. శాశ్వత మంచి నీటి పథకం కోసం అర్బన్ మిషన్ భగీరథ పథకం ద్వారా నిధులు తీసుకొచ్చి పనులు చివరి దశలో ఉండగా వాటిని ఏడాదిలో పూర్తి చేయకపోవడం నిర్లక్ష్యానికి అర్థం పడుతుందఅన్నారు.మెడికల్ కళాశాల, జిల్లా హాస్పిటల్ నర్సింగ్ కళాశాలలను పట్టించుకునే దిక్కులేదని, నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేగా దొంతి ఏ పద్ధతిలో అభివృద్ధి నిధులు తీసుకొచ్చారో చెప్పే ధైర్యం లేదన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల నిర్మాణం టెండర్లు ఎందుకు రద్దు చేశారో చెప్పాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ, భూ వివాదాలు, అవినీతి, పోలీస్ అక్రమ కేసులు, అరాచకాలు పెరిగి పేద సామాన్యుడు నలిగిపోతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. రూ. కోటి నిధుల ప్రజాధనం వృథా చేసి ప్రజా సంఘాలకు ప్రజలకు ఉపయోగపడే ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ ను క్యాంప్ ఆఫీస్ గా మార్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, మున్సిపల్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్, నల్ల మనోహర్ రెడ్డి, మునిగాల వెంకట్‌రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, నామాల సత్యనారాయణ, వేములపెల్లి ప్రకాష్ రావు, మండల శ్రీనివాస్, దుశ్యంత్ రెడ్డి, వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరు వరకు సర్వేను పూర్తి చేయాలి

ఎంపీడీవో శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పూర్తి చేయాలని ఎంపీడీవో శంకర్‌నాయక్ సూచించారు. పర్వతగిరి మండలంలోని వడ్లకొండ, రావూర్, పెద్దతండా, దూపతండా, అన్నారం షరీఫ్ గ్రామాలను శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలన చేశారు. అనంతరం ఆయన సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. రోజుకు 30 నుండి 50 ఇండ్ల వరకు పూర్తి చేయవలెనని సర్వేను వేగవంతం చేసి పూర్తిస్థాయి సమాచారం నమోదు చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయవలెనని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీవో పాక శ్రీనివాస్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలతో విద్యార్థుల అభ్యాసనాభివృద్ధికి తోడ్పాటు

స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ ఎ.భిక్షపతి

నవతెలంగాణ-పర్వతగిరి:



స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలతో విద్యార్థుల అభ్యాసనాభివృద్ధితో పాటు నైపుణ్యాభివృద్ధి కి తోడ్పడుతాయని జెడ్పీఎస్ఎస్ కొంకపాక ప్యానెల్ గ్రేడ్ హెడ్ మాస్టర్ ఎ.భిక్షపతి తెలిపారు. మండలంలోని కొంకపాక జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో శుక్రవారం 3వ ప్రైమరీ స్కూల్ లెవెల్ స్కూల్ కాంప్లెక్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్ లెవెల్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈస్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆర్పీలు గా శ్రీధర్ గౌడ్, డి.కిషోర్ అలాగే పర్వతగిరి, సంగెం మండలాల స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ వారికి అప్పర్ లెవెల్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం ఏర్పాటు చేశారు. వీరికి ఆర్పీలుగా పురుషోత్తమరావు, రమేష్, రాజన్న, సమన్వయ కర్తగా డి.విశ్వనాథం తదితరులు వ్యవహరించారు.

నిధులేవీ.. నియామకాలేవీ..?

100 పడకలకు 30 పడకలే..

అప్‌గ్రేడ్ కాని తీరు

మూడేళ్లుగా రాని నిధులు

దయనీయ స్థితిలో వర్ధన్నపేట ఆసుపత్రి

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయ ప్రతినిధి:

నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి ఎంతో మంది ప్రాణత్యాగం చేస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ ఏర్పడ్డ నిధులు, నియామకాలు మాత్రం ఎండమావిగానే మిగిలాయి. అందుకు వర్ధన్నపేట వైద్య విధాన పరిషత్ ఆసుపత్రే నిలువెత్తు సాక్ష్యం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం శాసనసభ ఎన్నికలకు ముందు హడావుడిగా వర్ధన్నపేట వైద్య విధాన పరిషత్ (వీవీపీ) ఆసుపత్రిని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆదేశాలు జారీ చేసి రెండేళ్లు గడుస్తున్నా నేటికీ ఈ 30 పడకల ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా మారలేదు. కాగితాలకే అప్‌గ్రేడేషన్ పరిమితమయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వర్ధన్నపేటతోపాటు తొర్రూరు, నర్సంపేట తదితర వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రులన్నింటిని నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం 100 పడకలకు అప్‌గ్రేడ్ చేస్తూ ఆదేశాలిచ్చింది. తొర్రూరు, నర్సంపేట ఆసుపత్రులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసినా, నేటికీ వర్ధన్నపేట వంద పడకల ఆసుపత్రికి నిధులను విడుదల చేయలేదు. దీంతో వంద పడకల ఆసుపత్రికి అవసరమైన మౌళిక వసతుల కల్పన ఎండమావిగానే మారింది.

వంద పడకలు కాదు.. 30 పడకలే..!

ఎన్నికలకు ముందు నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం హడావుడిగా ఆదేశాలు జారీ చేసినా వర్ధన్నపేట వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి మాత్రం నేటికీ 30 పడకల ఆసుపత్రిగానే కొనసాగుతుంది. వర్ధన్నపేట ఆసుపత్రితోపాటు వంద పడకల ఆసుపత్రిగా మారిన తొర్రూరు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రికి రూ.35 కోట్లు నిధులు మంజూరు కావడమే కాకుండా టెండర్ పిలవడం కూడా పూర్తయ్యింది. వర్ధన్నపేట ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చడంలో భాగంగా కావాల్సిన మౌళిక వసతుల కల్పనకు నేటికీ నిధులు విడుదల కాకపోవడం గమనార్హం. ఇప్పటికీ 30 పడకలకు సంబంధించిన మందులు మాత్రమే ఆసుపత్రికి వస్తుండడంతో రోగులకు సరిపోనూ మందులు ఇవ్వలేక డాక్టర్లు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. అవసరమైన భవనాలు నిర్మించకపోవడంతో రోగులకు అవసరమైన వార్డులు ఏర్పాటు చేయలేదు. వంద పడకల ఆసుపత్రికి అవసరమైన నియామకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం చేయలేకపోయింది.



అవసరమైన పరికరాలను ఇప్పటికీ సమకూర్చలేదు.

నియామకాలేవీ..?

వర్ధన్నపేట వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసినా నేటికీ నియామకాలు జరుగలేదు. దీంతో 30 పడకల ఆసుపత్రిలో నియమితులైన అధికారులు, సిబ్బందే ప్రస్తుతం పనిచేస్తున్నారు. తాజాగా నర్సంపేట వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిని బోధనాసుపత్రిగా మార్చడంతో అక్కడి సిబ్బందిని వర్ధన్నపేట ఆసుపత్రిలో సర్దుబాటు చేశారు. త్వరలో వైద్య, ఆరోగ్య శాఖలో జరిగే పునర్వవస్థీకరణతో ఈపోస్టులు ఇతర ప్రాంతాలకు వెళ్లే అవకాశం లేకపోలేదు. అప్పుడు వర్ధన్నపేట ఆసుపత్రిలో వైద్యాధికారులు, సిబ్బంది కొరత ఏర్పడే అవకాశముంది.

39 పోస్టులు ఖాళీ..

వర్ధన్నపేట వంద పడకల ఆసుపత్రిలో వైద్యాధికారులు, నర్సింగ్, టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది మొత్తంగా వంద మంది సిబ్బందిని నియమించాల్సి వుంది. ఇందుకు ప్రస్తుతం 61 మంది సిబ్బంది మాత్రమే పనిచేస్తున్నారు. 39 పోస్టులు ఖాళీగా వున్నాయి. ముగ్గురు సిబ్బంది ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్నారు. సివిల్ సర్జన్ స్పెషలిస్టులు 10 మందికిగాను 5గురు ప్రస్తుతం పనిచేస్తుండగా, మరో 5 పోస్టులు ఖాళీగా వున్నాయి. డిప్యూటీ సివిల్ సర్జన్ పోస్టులు 14 వుండగా, ఇందులో 7గురు మాత్రమే పనిచేస్తుండగా, మరో 7 పోస్టులు ఖాళీగా వున్నాయి. సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్‌లు 22 పోస్టులకు కేవలం 6గురు మాత్రమే వున్నారు. మరో 16 పోస్టులు ఖాళీగా వున్నాయి. స్టాఫ్ నర్స్ పోస్టులు 26కు 23 మంది పనిచేస్తున్నారు. మరో మూడు పోస్టులు ఖాళీగా వున్నాయి. రేడియోగ్రాఫర్ పోస్టులు 2 వుండగా, 2 పోస్టులు ఖాళీగానే వున్నాయి. డార్క్ రూమ్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు ఖాళీగానే వున్నాయి. ఈ పోస్టులను ఔట్ సోర్సింగ్ సిబ్బందితో పనిచేయిస్తున్నారు. ఎంఎన్‌ఓ, ఎఫ్ఎన్‌ఓ పోస్టు 1 ఖాళీగా వుంది. స్వీపర్ పోస్టు 1 ఖాళీగా వుండగా, ఈ పోస్టును సైతం ఔట్‌సోర్సింగ్‌లో నియమించడం గమనార్హం. ధోబీ పోస్టు, మిడ్‌వైఫ్ పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ పోస్టులు కూడా నర్సంపేట ఆసుపత్రిని టీచింగ్ ఆసుపత్రి చేయడంతో అక్కడున్న సిబ్బందిని వర్ధన్నపేట ఆసుపత్రిలో సర్దుబాటు చేశారు. త్వరలో జరుగబోయే పునర్వవస్థీకరణలో వర్ధన్నపేట ఆసుపత్రిలో సర్దుబాటు చేసినా పోస్టులు ఇతర ఆసుపత్రులకు బదలాయించే అవకాశముందని వైద్యవర్గాలు చెబుతున్నాయి. అదే జరిగితే వర్ధన్నపేట ఆసుపత్రికి సిబ్బంది కొరత తప్పదు.

మూడేళ్లుగా రాని అభివృద్ధి నిధులు

వర్ధన్నపేట వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి అభివృద్ధి నిధులు గత మూడేళ్లుగా రావడం లేదు. దీంతో ఆసుపత్రి అభివృద్ధి కుంటుపడింది. వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రతిఏటా రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధి నిధులను విడుదల చేయాల్సి వున్నా గత మూడేళ్లుగా సుమారు రూ.3 లక్షల నిధులు రావడం లేదు.

మౌళిక వసతులేవీ..?

వర్ధన్నపేట ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చామని ప్రకటనలు చేశారే తప్పా అవసరమైన భవనాలను నిర్మించి వార్డులను ఏర్పాటు చేయలేదు. రోగుల అవసరాల మేరకు పరికరాలను సమకూర్చలేదు. సిటి స్కాన్, అల్ట్రా సౌండ్, ఆపరేషన్ థియేటర్, జనరేటర్‌ను నేటికీ ఏర్పాటు చేయలేదు. ఆసుపత్రి చుట్టూ ప్రహరి గోడ నిర్మాణం సైతం జరుగలేదు. ల్యాబ్‌ను వంద పడకల అవసరాల మేరకు తీర్చిదిద్దలేదు. బ్లడ్ బ్యాంకును సైతం ఏర్పాటు చేయలేదు.

సత్వరమే నిధులు మంజూరు చేయాలి

మిద్దెపాక రవీందర్, వర్ధన్నపేట



వర్ధన్నపేట ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చుతూ జీవోలిచ్చినా, నిధు లు ఇవ్వలేదు. దీంతోపాటు అప్‌గ్రేడ్ అయిన తొర్రూరు వంద పడకల ఆసుపత్రికి రూ.36 కోట్లు మంజూరయ్యాయి. వర్ధన్నపేట ఆసుపత్రికి సైతం రూ.36 కోట్లు మంజూరు చేసి మౌళిక వసతులతోపాటు వైద్యాధి కారులు, టెక్నీషియన్లు, నర్సింగ్, ఇతర సిబ్బందిని వెంటనే నియమించాలి.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను యధావిధిగా రెగ్యులర్ చేయాలి

డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట 48 గంటల నిరసన ముగింపు

హాల్ టికెట్లను దగ్ధం చేసిన ఏఎన్ఎంలు

నవతెలంగాణ-వరంగల్



వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, ఈసీఏఎన్ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్ఆర్‌డీ ఏఎన్ఎంలు ఇతర అన్ని రకాల ఏఎన్ఎంలను రాత పరీక్ష లేకుండా యధావిధిగా రెగ్యు లర్ చేయాలని డిమాండ్ చేశారు. వరంగల్ లోని డీఎంహెచ్‌వో కార్యాలయాల ఎదుట 48 గంటల నిరసన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు రాత పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేత, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు 24 సంవత్సరాల నుండి రెగ్యులర్ కాకపోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. గత 24 ఏళ్లుగా సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు, నిరవధిక సమ్మెలు చేసిన ప్రభుత్వం నేటికీ రెగ్యులర్ చేయకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాత పరీక్షను వాయిదా వేయాలని రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు డిమాండ్ చేస్తున్నారని అందులో భాగంగానే శుక్రవారం రాష్ట్రంలోని 33 జిల్లాల ముందు 48 గంటల నిరసన కార్యక్రమాలు జయప్రదంగా ముగిసినట్లు యాదానాయక్ తెలిపారు. ప్రభుత్వం వెంటనే రాత పరీక్షను వాయిదా వేయాలని, లేనిఎడల ఆదివారం హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు శ్రీనివాస్, సుజాత, సరోజ చంద్రకళ, ప్రభావతి, సాంబలక్ష్మి, మంజుల, పుష్పలత, విజయ కవిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ భవన నిర్మాణానికి సరిపడా నిధులు కేటాయించాలి

వామపక్ష కార్మిక ప్రజాసంఘాల డిమాండ్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆజంజాహి మిల్లు కార్మిక సంక్షేమ భవన నిర్మాణానికి ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించాలని వామపక్ష, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం శివనగర్ లోని ఎసిరెడ్డినగర్‌లో కార్మిక భవన నిర్మాణానికి ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆజంజాహి మిల్లు కార్మిక భవన్ స్థలాన్ని రక్షించాలన్నారు. అక్రమంగా కార్మిక భవనాన్ని కూల్చిన వస్త్ర వ్యాపారి ఓం నమశ్శివాయ పై కేసు నమోదు చేయాలని కోరారు. ఓం నమశ్శివాయ అనే వస్త్ర వ్యాపారి తన కాసం పుల్లయ్య షాపింగ్ మాల్ పేరుతో చేసుకున్న రిజిస్ట్రేషన్ పత్రాలను, బిల్డింగ్ పర్మిషన్‌ను రద్దు చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి స్పందించి కార్మికుల పక్షాన నిలిచి కార్మిక భవనం కట్టేందుకు కృషి చేస్తానని తెలపడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు సింగారపు బాబు, సీపీఐ నాయకులు ఎండీ.ఖాసీం, న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు గంగుల దయాకర్, సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి న్యూడెమోక్రసీ, ఎంసీపీఐ నాయకులు ఆరెల్లి కృష్ణ, నర్ర ప్రతాప్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో-కన్వీనర్ రమాదేవి, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకుడు కొంపల్లి ప్రవీణ్, సీఐటీయూ జిల్లా నాయకులు ఇనుముల శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, ఉపాధ్యక్షుడు ఉసిల్ల కుమార్, సహాయ కార్యదర్శి ఆవుల ఉదయ్, ఆజాంజాహి మిల్లు కార్మిక సంఘం నాయకులు ఆరెల్లి భిక్షపతి, కొత్తపల్లి సాంబయ్య, అంకాల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలి..

సీపీఐ(ఎం) పార్టీ డిమాండ్..

అమిత్ షా దిష్టిబొమ్మ దహనం..

నవతెలంగాణ-చెన్నారావుపేట



కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్‌షా రాజ్యసభలో అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని సీపీఐ(ఎం) పార్టీ తరుపున డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాశామంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ మాట్లాడుతూ అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సైతం సమర్థించడం సిగ్గుచేటని ఎద్దేవాచేశారు. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నెక్కొండ ఏరియా కమిటీ సభ్యులు ఎనుగుతల నరేష్, జన్ను రమేష్, ఐలయ్య అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ నాయకులు జన్ను రవి, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి బాష్మియా, నాయకులు తాటికాయల మధు, చిలపాక ప్రవీణ్, కుక్కల నవీన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పదవీ నుండి అమిత్ షాను తొలగించాలి

కాంగ్రెస్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-కాశిబుగ్గ



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను కేంద్ర హోంశాఖ మంత్రి పదవీ నుండి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు నిరసిస్తూ శుక్రవారం 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీ నగర్ జంక్షన్ నుండి ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ వరకు అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి, అమిత్ షా దిష్టిబొమ్మను దగ్గం చేశారు. ఈసందర్భంగా ఎనుమాముల పోలీస్ స్టేషన్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పై కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కో-ఆర్డినేటర్ అడుప మహేష్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, ఎస్సీ, ఎస్టీ విభాగాల డివిజన్ అధ్యక్షులు పస్తం శంకర్, రాధాకృష్ణ, వివిధ శాఖల అధ్యక్షులు సౌరం చిన్ని, త్రికోవేల శ్రీను, ఈర్ల రాజేందర్, గొలుసుల సంతోష్. నాయకులు సౌరం సుభాష్, పత్రి రాజేష్, కల్ నాయక్, సారంగం, పాణి, ప్రభాకర్, సుధాకర్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ



పార్లమెంటులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై హోం శాఖామంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు సమర్థనీయం కాదని, ఆయన వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం ఖిలా వరంగల్ పడమర కోటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా రత్నమాల మాట్లాడుతూ మొదటినుండి ఆర్ఎస్ఎస్ బిజెపి బాబాసాహెబ్ అంబేద్కర్‌ను చిన్నచూపు చూస్తుందని, అంబేద్కర్‌ను అవమాన పరుస్తూ ఆయన రచించిన రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తూ మనువాదాన్ని ముందుకు తేవడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు అరూరి కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు యారా ప్రశాంత్, ప్రజానాట్యమండలి నాయకులు వలదాసు దుర్గయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు భవాని, ఆవుల ఉదయ్, ఉసిల్ల కుమార్, ఖాన్, అనిత, కాంపెల్లి బాబు, గౌస్ పాషా, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

సీతంపల్లి రవీందర్

నవతెలంగాణ-సంగెం



ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె దీక్ష శిబిరాన్ని వరంగల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు సీతంపల్లి రవీందర్ ఆధ్వర్యంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా సీతంపల్లి రవీందర్ మాట్లాడుతూ 16 రోజులుగా పాఠశాల విద్యాశాఖలో కీలకంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకు వెళ్లడం వల్ల విద్యా వ్యవస్థ కుంటుపడిందని వారిని రెగ్యులర్ చేసి ప్రభుత్వం వారి డిమాండ్లను నెరవేర్చి సమ్మె విరమింప చేయాలని ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి సుధాకర్ రావు, జాయింట్ సెక్రెటరీ నరసింహచారి, శ్రీనివాస్, సమ్మిరెడ్డి, సదాశివరావు, వరంగల్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దోనికల శ్రీధర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు షఫీ, తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల ఇండ్ల స్థలాల కోసం భూమి పరిశీలన

నవతెలంగాణ-రాయపర్తి



మైలారం రిజర్వాయర్ క్రింద భూమి కోల్పోయిన నిర్వాసితులైన మోరిపిరాల గ్రామానికి చెందిన ప్రజలు ఇండ్ల నిర్మాణాల కోసం జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోగా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ ఆర్‌డీవో సత్యపాల్ రెడ్డి శివరామపురం (ఆర్అండ్ఆర్) గ్రామంలో ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రిజర్వాయర్‌లో ఇల్లు కోల్పోయిన ప్రజలకు ఆర్అండ్ఆర్ క్రింద ఇళ్ల స్థలాలు కేటాయించడానికి క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూమిని పరిశీలించడం జరిగిందన్నారు. ఆయన వెంట తహసిల్దార్ శ్రీనివాస్, నాయబ్ తహసీల్దార్ గంకిడి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ చంద్రమోహన్, సర్వేయర్ వీర స్వామి తదితరులు ఉన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-నయీంనగర్

తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా కేంద్రంలోని ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద గత 16 రోజులుగా సమ్మె చేస్తుండగా శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పోరాటాల ద్వారానే ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరిస్తాయన్నారు. మీ న్యాయమైన డిమాండ్ల సాధనకు సీపీఐ(ఎం) మద్దతుగా ఉంటుందని హామీఇచ్చారు. మీ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని, సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అప్పటివరకు తక్షణమే పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులూ గొడుగు వెంకట్, సమగ్ర శిక్షఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.షఫీ, ప్రధాన కార్యదర్శి బి.రఘు, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.క్రాంతికుమార్, జి.సాయిలత, వరంగల్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీధర్, రాష్ట్ర బాధ్యులు మొగిలిచర్ల శ్రీనివాస్, డి.రాజు, జ్యోతి, మనోజ, యాదగిరి, పబ్బు రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ కరపత్రం విడుదల

హనుమకొండ ,వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఏకశిలాపార్కు వద్ద నిర్వహిస్తున్న ధర్నా శిబిరంలో టిపిటిఎఫ్ కర పత్రాన్ని విడుదల చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరానికి హాజరైన టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ లు మాట్లాడుతూ కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి, సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి వారందరికీ మినిమం టైం స్కేల్ ను ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నేటి ధర్నాను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సాంబయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అర్హులైన నిరుపేదలందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు ప్రభుత్వం పంపిణీ చేయాలని డిమాండ్‌చేస్తూ సీపీఐ(ఎం) కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిర్వహించనున్న ధర్నాను అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సాంబయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఫాతిమా నగర్ లో సీపీఐ(ఎం) ఐపార్టీ కార్యాలయంలో జంపాల రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి హాజరై సాంబయ్య మాట్లాడుతూ సువిశాల భారత దేశంలో పేదవారికి ఉండడానికి కనీసం 100గజాల స్థలం లేక నిలువ నీడలేక దిక్కులేనిపరిస్థితిలో దినదిన గండంగా బతుకుతున్నారన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన ఇళ్ల వాగ్దానాలను నెరవేర్చకపోవడం వలన ఇండ్లు లేని పేదల సంఖ్య పెరుగుతుందని, ఇంటి స్థలాలు లేక నిస్సహాయ స్థితిలో ఉండిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో అన్నివార్డులు, గ్రామాల్లో సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి రాజకీయాలకతీతంగా అర్హులైన పేద వారందరికీ ఇండ్లస్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పంచాలని, సర్వేనెంబర్ 579 కందులబండ భూమికి హద్దులు నిర్ణయించి కంచెవేసి భూ కబ్జాదారుల నుండి ఆ భూమిని రక్షించాలని అన్నారు. ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే పంచాలని, న్యూ శాయంపేటలో డబుల్ బెడ్రూంల నిర్మాణంలో భూములు కోల్పోయిన దళితులకు వెంటనే డబుల్ బెడ్రూంలు కేటాయించాలన్నారు.

జీవో నెంబర్ 58 ప్రకారం అర్హులైన అందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రధాన డిమాండ్లతో నేడు శనివారం కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను మండలంలోని పేద ప్రజలందరూ హాజరై కలెక్టర్‌కు దరఖాస్తులు ఇచ్చి ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు తొట్టె మల్లేశం, ఫాతిమా నగర్ శాఖ సభ్యులు తిక్క సాంబయ్య, కూరం దేవేందర్ యాదవ్ ,సునీత, కొట్టే రజిత తదితరులు పాల్గొన్నారు.

జీవో నెం.58 ప్రకారం పట్టాలివ్వాలి



సుబేదారి : ఇండ్ల స్థలాలు, పట్టాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని నేడు శనివారం ధర్నా నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు, సూర్జిత్‌నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు కారు ఉపేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీవో నెంబర్ 58 ప్రకారం అర్హులైన అందరికీ పట్టాలు ఇవ్వాల ని ప్రధాన డిమాండ్లతో శనివారం కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను మండలంలోని పేద ప్రజలందరూ హాజరై కలెక్టర్ కు దరఖాస్తులు ఇచ్చి ఈ ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) కారు ఉపేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సభ్యులు దార్ల ప్రభాకర్, వంగ సదానంద, కేతమ్మ లక్ష్మణ్, వనమాల రజిత, షర్పుద్దీన్, పార్వతి, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎంపీపీ పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట చేనేత కార్మికుడు బాసాని కైలాసం అనారోగ్యంతో శుక్రవారం మరణించాడు.మాజీ ఎంపీపీ బాసానిచంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు బా సాని లక్ష్మీనారాయణ, నాయకులు బాసాని సదాశివుడు సందర్శించి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టీ.ఉప్పలయ్య



నవతెలంగాణ-నయీంనగర్

కార్మికుల హక్కుల సాధనకు పోరాటాలు, ఉద్యమాలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ రాంనగర్ సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో సీఐటీయూ హనుమకొండ నార్త్ మండల కమిటీ సమావేశం బొట్ల కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పలయ్య మాట్లాడుతూ హనుమకొండ నార్త్‌మండలంలోని అన్నిరంగాల కార్మికుల సమస్యలపై వారిహక్కుల కోసం పోరాటాలు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సీఐటీయూ సభ్యత్వం, నివాస ప్రాంతాల్లోని అన్ని రకాల కార్మికులు చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ హనుమకొండ నార్త్ మండల కార్యదర్శి మంద మల్లేశం, కాజీపేట సీఐటీయూ పట్టణ కార్యదర్శి కారు ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల రవి తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-ఆత్మకూరు

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ ఇన్చార్జి కలెక్టర్ సత్యశారద అన్నారు. మండలంలోని అక్కంపేటలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. అక్కంపేట గ్రామపంచాయతీని సందర్శించి గ్రామపంచాయతీలో సర్వే చేసినప్పుడు ప్రతీఇంటికి వెళ్లి ప్రతీఅంశాన్ని పరిగణలోకి తీసుకొని వెబ్‌సైట్‌లో ఎలాంటి తప్పులు లేకుండా నమోదుచేయాలని పంచాయతీ కార్యదర్శి సంపూర్ణను ఆదేశించారు. గ్రామంలో ఎన్ని ఇళ్లు ఉన్నాయని ? ఎంతవరకు సర్వే పూర్తయిందని ? కలెక్టర్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు గ్రామంలోని 995 ఇళ్లకుగాను 187ఇళ్ల సర్వే పూర్తిచేసినట్లు మండల నోడల్ అధికారి రాజేందర్ తెలిపారు. మిగిలిన వాటిని డిసెంబర్ చివరి వరకు పూర్తి చేయుటకు ప్రణాళిక చేసుకోవాలని ప్రతీరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఫీల్డ్‌లో ఉండి సర్వేపూర్తి చేయాలని కలెక్టర్ మండల అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డి రాజేందర్, ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, సీఐ ఆర్.సంతోష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సంపూర్ణ, ఇందిరమ్మ గ్రామకమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను కేంద్ర మంత్రిమండలి నుండి తొలగించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భారతదేశంలోని వివిధ మతాలు, కులాలు గల అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి భిన్నత్వంలో ఏకత్వం ఉండేలా రాజ్యాంగ నిర్మించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా నిన్న రాజ్యసభలో చర్చ సందర్భంగా ప్రతిపక్షాలు అంబేద్కర్ పేరును ఉచ్చరిస్తూ మాట్లాడుతుండగా ఆగ్రహానికి గురైన అమిత్ షా అంబేద్కర్ పేరును పదేపదే ఉచ్చరించడం కంటే ఏదైనా దేవుని పేరును ఉచ్చరిస్తే మీరు స్వర్గానికైనా వెళతారని మాట్లాడడం చాలా విచారకరమని అలాంటి వ్యక్తిని కేంద్రమంత్రి మండలి నుండి తక్షణమే బర్తరఫ్ చేయాలని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. హనుమకొండ అంబేద్కర్ సెంటర్‌లో కేవి పీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో మంద సంపత్ మాట్లాడుతూ ఈ ప్రపంచంలోనే మేధావులుగా గుర్తింపు పొందిన ఇద్దరు వ్యక్తులలో మొదటి వారు ఈ దోపిడి వ్యవస్థ అంతమొందించడానికి కార్మిక వర్గానికి, పీడిత ప్రజలకు పోరాట సిద్ధాంతాన్ని అందించిన కమ్యూనిస్టు సిద్ధాంతవేత్త కామ్రేడ్ కారల్ మార్క్స్ అయితే, రెండవ వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అలాంటి ప్రపంచ మేధావి రాసిన రాజ్యాంగాన్ని గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం మార్చాలని ప్రయత్నం చేస్తుందని అది సాధ్యపడకపోవడంతో అసహనానికి గురైన మంత్రి అమిత్ షా గారు పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ పట్ల తనకున్న భావజాలాన్ని వ్యక్తపరిచారని,

ఇది ఆయన ఒక్కడి విషయం కాదని తన మాత సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ రాజ్యాంగం ఆమోదించిన మొదటి రోజు భారతదేశాని ఎలాంటి రాజ్యాంగం అవసరం లేదని ఈ దేశంలో ఇప్పటికే మనుధర్మ శాస్త్రం రాజ్యాంగం రూపంలో ఉందని దాన్ని ఈ దేశ రాజ్యాంగంగా ఆమోదించాలని డిమాండ్ చేసింది,

చాతుర్వర్ణ వ్యవస్థను సమర్థించే మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా అమలుపరిచే ఆర్ఎస్ఎస్ ఆలోచనలను అమిత్ షా వ్యక్తపరిచారని అదే జరుగుతే ఈ దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడి, రాజ్యాంగ హక్కులు హరించుకుపోయి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలవారు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా అన్ని రకాల హక్కులను కోల్పోయి కుల వత్తులు చేసుకునే వారిగా వెట్టి చాకిరి చేసే బానిసలుగా మారే పరిస్థితి వస్తుందని, అందుకని భారత రాజ్యాంగ ని రక్షించుకొనుటకు మనుధర్మ శాస్త్రాన్ని మట్టు పెట్టేందుకు కెవిపిఎస్ రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని అందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపా క రాజేందర్, ముడుసు నారాయణ, సహాయ కార్యదర్శులు గడ్డం అశోక్, దానబోయిన రాంబాబు, జిల్లా నాయకులు ఆలకుంట యాకయ్య, కోడెపాక సదానందం, బిక్షపతి, శ్రీను, తవుటం చంద్రశేఖర్ ఉషయ్య, ఓర్స్ నవ్య ,దాసరపు సరిత, పెంబర్తి ప్రవళిక, ఆలూరు లావణ్య, ఆలూరు సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

ఎన్జీవోస్ కాలనీ : శీతాకాల పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సందర్భంగా, భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాల వజ్రోత్సవాల సందర్భంగా పార్లమెంట్లో చర్చ జరుగుతున్న సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను కించపరుస్తూ మాట్లాడిన మంత్రి అమిత్‌షాను వెంటనే కేంద్రమంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ, సిఐటియు మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సమయంలో, కాజీపేట సర్కిల్ ఆఫీస్ ముందు, మడికొండ జంక్షన్ లో మున్సిపల్ కార్మికుల నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మున్సిపల్ యూనియన్ కాజీపేట మండల అధ్యక్ష కార్యదర్శులు రొంటాల కోటి, ఎర్ర నరేష్లు మాట్లాడుతూ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి, దళితుల అంటరానితనానికి,కుల వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయుడని, దళిత జాతి ఉద్ధరణ కోసం భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తిని అన్నారు. భారతదేశాన్ని ఎలా పరిపాలించాలో దిశ నిర్దేశించే సిద్ధాంతాన్ని, భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రముఖ వ్యక్తి అని కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను భారత పార్లమెంటు నిండు సభలో, కించపరుస్తూ, అవమానిస్తూ, వ్యాఖ్యలు చేసిన మతోన్మాద బిజెపి ప్రభుత్వ కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎర్ర నరేష్, రొంటాల కోటి నిరసన తెలిపారు.



వీఎంఆర్‌లో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వీఎంఆర్ ప్రదీప్ కుమార్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు 71 మంది రక్తదానం చేశారు. వీఎంఆర్ సంస్థ సమాజ శ్రేయస్సుకు తోడ్పడే కార్యక్రమాల ప్రాముఖ్యతను గుర్తిస్తూ ఎల్లవేళలా ముందుంటుందని కార్యదర్శి జి.కరుణశ్రీ, కోశాధికారి డాక్టర్ సుశాంత్ వేముగంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎల్లయ్యలు పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు జి.కిషన్ రావు, జి. శ్రీనివాస్, విఎంఆర్ భాగస్వామ్యానికి తాము కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన



నవతెలంగాణ-ఎల్కతుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఇల్లు ఇచ్చేందుకు చేస్తున్న సర్వేను హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. మండల కేంద్రంతో పాటు చింతలపల్లిలో పలు ఇళ్లను ఆయన పరిశీలించి పారదర్శకతతో, సర్వే చేయాలని సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, గ్రామ కార్యదర్శి సతీష్ తదితరున్నారు.

ఎల్కతుర్తి ఎస్ఐ సస్పెండ్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎల్కతుర్తి ఎస్సైగా పనిచేస్తున్న గోదరి రాజకుమార్ నూ సిపి అంబర్ కిషోర్ జూ సస్పెండ్ చేసినట్లు సీఐ పులి రమేష్ తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సోదరుని కుమారుడు అనుప్ బర్త్ డే కు అనుమతి లేకుండా వెళ్ళినందుకు, ఇతర కారణాలతో సస్పెండ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

తహసిల్దార్‌కు మెమోరాండం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గంగిరేణి గూడెంలోని సర్వేనెంబర్ 263 ప్రభుత్వ భూమిలో గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని శుక్రవారం తహసిల్దార్ కాల్వల సత్యనారాయణకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పరకాల ఏఎంసి డైరెక్టర్ శానం కుమారస్వామి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వేముల రమేష్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 263లో ఇండ్ల స్థలాల కోసం కేటాయించారని, ఆ స్థలంలో ఇల్లు నిర్మించుకోకపోవడంతో స్థలంఖాళీగా ఉందని,ఆ స్థలానికి జిపి భవన నిర్మాణానికి కేటాయించాలని తహసిల్దారును కోరారు.

ఎన్ఐటిలో ఘనంగా నిట్‌మస్ -24



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎన్ఐటి వరంగల్‌లో వార్షిక క్యాంపస్ క్రిస్మస్ వేడుకలు గురువారం రాత్రి ఎన్ఐటి ఇన్స్టిట్యూట్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ అలుమ్ని అఫైర్స్ డీన్ ఇన్ చార్జి ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసరావు హాజరయ్యారు. క్రిస్మస్ సందర్భంగా విద్యార్థులకు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఐఐటీరూర్కీకి చెందిన ప్రొఫెసర్ పిఎస్.చానీ ప్రస్తుతం యువత ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి మాట్లాడుతూ విద్యార్థులు తమ మనస్సాక్షికి విరుద్ధంగా ప్రవర్తించవద్దని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి 600 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, చినాన్రులు స్కిట్‌లు, సంగీత కార్యక్రమాలు నిర్వహించారు.

పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు పాఠశాల దశ నుండే పట్టుదలతో చదివితే లక్ష్యాన్ని సులువుగా చేరుకోవచ్చని హనుమకొండ సిడబ్ల్యుసి సభ్యులు కజాంపురం దామోదర్ అన్నారు.శుక్రవారం జీడబ్ల్యుఎంసీ పరిధిలోని 1వ డివిజన్ పలివేల్పులలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన 'సంస్కార వికాసశిక్షణ' కార్యక్రమంలో దామోదర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ జీవితానికే ముఖ్యమైన విద్యపై ఎక్కువ శ్రద్ధచూపుతూ చదువుతోపాటు, సంస్కారం, మంచి అలవాట్లు, క్రమశిక్షణ ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని అలవరచుకోవాలని అన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ఒక జీవిత లక్ష్యం అవసరమని, అందుకు డెసిషన్, డెడికేషన్, డిటర్మినేషన్ అవసరమన్నారు. విద్యార్థులందరూ ఎందుకు ? ఏమిటి ?, ఎలా..? వంటి ప్రశ్నలు సంధించడం ద్వారా విద్యను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శుభాషిణిదేవి, అనుగం జనార్ధన్,తేరాల యుగంధర్, వర్ధెల్లి మాలహల్ రావు, మార్కరవీందర్ గౌడ్, లక్ష్మినారాయణ పాఠశాల స్టాఫ్, 600మంది విద్యార్థులు పాల్గొన్నారు.

రక్షణ కల్పించాలని పోలీసులకు వృద్ధురాలి వినతి

నవతెలంగాణ-కమలాపూర్

కోర్టు ఉత్తర్వులను అమలుపరిచి తన ప్రాణాలకు రక్షణ కల్పించాలని 80 ఏళ్లవయోవృద్ధురాలు తొగరి లక్ష్మి కమలాపూర్ పోలీసులను వేడుకున్నారు. శుక్రవారం మండలంలోని కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ మండలంలోని కానిపర్తికి చెందిన తనకు ఉన్న భూమిని కాజేసేందుకు కోడలు, మనవడు యత్నిస్తున్నారని వారితో ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని కోరారు.

పార్లమెంట్ సాక్షిగా అవమానించిన అమిత్‌షాను అరెస్ట్ చేయాలి











నవతెలంగాణ-నయీంనగర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పడమే కాకుండా, హోం మంత్రి పదవి నుంచి అమిత్ షాను భర్తరఫ్ చేయాలని డివైఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ డిమాండ్ చేశారు. శుక్రవారం హన్మకొండ అంబేద్కర్ సెంటర్‌లో డివైఎఫ్ఐ హన్మకొండ మండల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంచేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి స్వేచ్ఛ, మానవత్వం, సామాజిక న్యాయం, ఇలా అనేక రకాలైన ప్రజాస్వామ్య విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని పదేపదే స్మరించడం ఏ నేరం కిందికి వస్తుందో అని అమిత్ షా దేశ ప్రజలకు తెలపాలన్నారు. అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచనలు అమలు చేయకుండా ఆశాస్త్రీయమైన మనువాద భావాజాలాన్ని పదేపదే పార్లమెంటులో ప్రస్తావించడం అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనమని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారంగానే అమిత్ షా కూడా తమ పదవికి ప్రమాణ స్వీకారం చేసిన విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పదేపదే రాజ్యాంగం మీద, అంబేద్కర్‌మీద దేశవ్యాప్తంగా విషంచిమ్మే కార్యక్రమాలు చేస్తుందని, దీనిని ఉపసంహరించుకోకపోతే భారత దేశ ప్రజల నిరసనలు బిజెపి నాయకులు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో రచపుడి యువన్, భాను, రాహుల్, అజాయ్, మహేశ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

ఎల్కతుర్తి : భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ అంబేద్కర్ పై మాటజారిన కేంద్రమంత్రి అమీషాపై మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం మాజీ అధ్యక్షులు సుఖిని సంతాజి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వాళ్ల రాముని పూజిస్తే తప్పులేదుకానీ, తాము అంబేద్కర్ నూ పూజిస్తే తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, అంబాల రమేష్, బక్క రవి, ప్రకాష్, రాంసింగ్, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

దామెర : మండలం ఊరుగొండ గ్రామంలో అంబేద్కర్ సెంటర్లో డిసెంబర్ 17న రాజ్యసభలో అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపాక బిక్షపతి ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, మాజీ సర్పంచులు జన్ను రామచందర్, జక్కుల రవీందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల సుధాకర్, మండల మహిళా ప్రధాన కార్యదర్శి తిక్క రజిత తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

ఆత్మకూరు : డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రహోం మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేసి రాజద్రోహం కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, జిల్లా అ ధ్యక్షుడు మాదాసి సురేష్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదం రవి డిమాండ్ చేశారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మైదం రవి ఆధ్వర్యంలో గూడెప్పహడ్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నల్ల బ్యాడ్జీలతో లతో నిరసన వ్యక్తంచేశా రు. శుక్రవారం సీఐ సంతోష్ కుమార్‌కు డీబీఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. అమిత్‌షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసు కొని తక్షణమే బహిరం గ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమం చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, నాయకులు బాగాజి రజనీకాంత్ మాదాసి సుధాకర్ మేకల బిక్షపతి మోరే ఐలయ్య,డిఎస్పి మండల అధ్యక్షులు బాగాజీ రజినీకాంత్ , జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సలీం పాషా, డీఎస్పీ మండల నాయకులు ,సుధాకర్, సైలని బాబా, డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు చుంచు రాజేందర్,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసీ సురేష్, చుంచు నరేష్ తదితరులు పాల్గొన్నాను.

హసన్‌పర్తి : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని హసన్ పర్తి మండల మాల మహానాడు నాయకులు ప్రభాకర్, పోతరాజు చుక్క ప్రభాకర్,.పోతరాజు మల్లికార్జున్, కనకం మనోహర్,పోతరాజు జ్ఞానేశ్వర్,.పోతరాజు నగేష్,గరిగే రాజు,గరిగే వేణు,పోతరాజు కుమార్ స్వామి,పోతరాజు రాజు, కనకం వంశీ,గిద్ద స్వామి డిమాండ్ చేశారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాక్యలు చేయడాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.

నవతెలంగాణ 3
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
శనివారం డిసెంబర్ 21, 2024

సైకాలజిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా భట్టి దేవేందర్



నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా బట్టి దేవేందర్‌ను ఎన్నుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సైకాలజిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోతుకూరి రామచందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసి జిల్లా కార్యవర్గ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహదేవపూర్ మండలానికి చెందిన బట్టి దేవేందర్ అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా బి కార్తీక్ రెడ్డి, గౌరవ అధ్యక్షునిగా బి తిరుపతిని, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వట్టి దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులు యువజనుల్లో మానసిక ధృఢత్వం పెంపొందించడానికి సైకాలజిస్టుల పాత్ర కీలకమని అన్నారు. ఆత్మహత్యలు, బాల్యవివాహాలు, మానసిక రుగ్మతలు జరగకుండా తెలంగాణ సైకాలజిస్ట్ సంఘం ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తూ వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

తాత్కాలిక ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

- వెంకటాపూరు స్పెషల్ ఆఫీసర్ జి జయవసంత లక్ష్మి



నవతెలంగాణ - ములుగు(వెంకటాపూర్)

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న తాత్కాలిక పీజీ సీఆర్టీ ఇంగ్లిష్ పోస్టు భర్తీకి ఆహ్వా నిస్తున్నట్లు కేజీబీవీ జవహర్‌నగర్ స్పెషల్ ఆఫీసర్ జీ జయ వసంత లక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ బీఈడి, ఎంఎ ఇంగ్లిష్ చదివిన స్థానిక మహిళా అభ్యర్థి, వారి ధ్రువీకరణ పత్రాలతో నేడు కస్తూరిబాగాంధీ బాలిక విద్యాలయం స్పెషలాఫీసర్ కు వ్యక్తిగతంగా దరఖాస్తు సమర్పించాలని ఆమె కోరారు.



మార్చి వరకు పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-మహదేవపూర్

చిన్నకాళేశ్వరం పంప్‌హౌస్ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులను వచ్చే మార్చి వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఇంజినీ రింగ్ అధికారులను ఆదేశించారు. మహదేవ్‌పూర్ మండలం బీరసాగర్ వద్ద చిన్న కాళేశ్వరం వద్ద గోదావరి నుండి నీటిని తరలించడానికి 250 మీటర్ల వరకు తరలించడానికి చేపట్టిన పంప్ హౌస్ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చిలో డ్రై రన్ నిర్వహించాల్సి ఉందని పనులల్లో వేగం పెంచాలని మెగా ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే పంప్ హౌస్‌లో విద్యుత్ సంబంధిత పనులను రానున్న మార్చి నాటికి పూర్తి చేసి డ్రై రన్ నిర్వహణకు సిద్ధం చేయాలని ఆదేశించారు. మోటార్లు, పంప్ హౌస్ మరమ్మత్తు పనులు పరిశీలించి పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. పనుల ప్రగతిపై ఎప్పటికపుడు నివేదికలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కాటారం సబ్ కలెక్టర్ మయంక్‌సింగ్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, డీఈలు సూర్యప్రకాశ్, ఉపేందర్, మెగా డీజీఎం వైవీ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం, హాస్టల్‌ను తనిఖీ

మహదేవపూర్ మండలంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించారు. కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ఓపీ రిజిస్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్ వార్డు, డ్రగ్ స్టోర్‌లను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పైకప్పు లికేజి అవుతుందని, మరమ్మత్తులు చేపించాలని సిబ్బంది కోరగా వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ రూమ్ లను తనిఖీ చేశారు. నూతన డైట్ మెనూ పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పాఠశాల పక్కన ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఎంపీడీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డాక్టర్ సుస్మిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, తదితరులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న ఉద్యోగులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తనతోపాటు సేవలందించిన సహ ఉద్యోగికి ఆర్థిక చేయూతను అందించి ఉద్యోగులు దాతృత్వం చాటుకున్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పి టల్లో హరిబాబు నర్సింగ్ ఆఫీసర్‌గా సేవలు అందిస్తున్నారు. ఈమధ్య తలసెమియా సికిల్ సెల్ అనే వ్యాధితో బాధపడుతుండగా ఆరోగ్యం బాగా క్షీణించింది. గాల్ బ్లాడర్, ప్లీహము ని ఆపరేషన్ చేసి తొలగించారు. పేద రికంతో బాధపడుతున్న హరిబాబుకు సహ ఉద్యోగి జన్ను కుమార్ నేతృ త్వంలో తోటి ఉద్యోగులు స్పందించి రూ.40,000 విరాళంగా అందించి దయా హృదయాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జాను కుమార్ గణేష్, ప్రమీల, ప్రసన్న, అనిత, తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంల నిరసన

నవతెలంగాణ - ములుగు

కాంట్రాక్టు ఏఎన్ఎంలను యథావిధిగా రెగ్యులర్ చేయాలని, రాత పరీక్షను రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు 48 గంటల నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ములుగు డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు 2 వ ఏఎన్ఎంలు రాత్రి అక్కడే నిద్రించి నిరసన తెలియజేశారు. రెండో రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం కాంట్రాక్టు ఏఎన్ఎంల పర్మినెంట్ కోసం ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం త్రిసభ్య కమిటీని వేసిందని అన్నారు. కానీ, ఆ కమిటీ ఇంతవరకు ఏఎన్ఎంలతో సమావేశాలు జరిపి ప్రభుత్వానికి ఎలాంటి నివేదిక ఇవ్వలేదని అన్నారు. కమిటీ వేసి ప్రభుత్వము ఏకపక్షంగా ఏఎన్ఎం పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిందని అన్నారు. ఇప్పటికే 20 సంవత్సరాలు పని చేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు కూడా పరీక్ష రాయాలని చెబుతుందని, ఇది ఎంతవరకు సబబు అన్నారు. ప్రభుత్వం ఇదే వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న మెయిల్ హెల్త్ అసిస్టెంట్లు పర్మినెంట్ చేసిందని, కానీ ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్ల పోస్టులను ఏఎన్ఎంలతో భర్తీ చేయకుండా పరీక్షలు నిర్వహించడం ఇతకత సీనియార్టీ ఉన్నవారికి అన్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఆలోచించి రాత పరీక్షలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంల జిల్లా నాయకురాలు జమున రాణి, మంజుల, పావని, సుజాత, సుగుణవతి, సూర్యకాంతమ్మ, అరుణ, సీత, సునీత, గీత ,సోమలక్ష్మి, అనురాధ, లక్ష్మి, శాంత, కౌసల్య, తిరుమల, చంద్రకళ, పుష్పలత పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని భూపాలపల్లి పోలీసులు పట్టుకున్నారు. రేషన్ బియ్యంను తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సీఐ ఆదేశాల మేరకు ఎస్ఐ శ్రీలత తన సిబ్బందితో జిల్లా కేంద్రంలోని గణేష్ చౌక్ లో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. టాటా మినీ వ్యాన్ వాహనంలో సుమారు 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మహారాష్ట్ర తరలించే ప్రయత్నం చేస్తుండగా అడ్డుకొని వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పెద్దాపూర్‌కు చెందిన మూల రమేష్, పల్లె గణేష్ ఇద్దరు భూపాలపల్లికి చెందిన రాజు సూచన మేరకు బియ్యం సేకరించి మహారాష్ట్రకు తరలిస్తున్నామని నిందితులు తెలిపారు. దీంతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

అమిత్ షా భేషరతుగా క్షమాపణ చెప్పాలి

ములుగు, జయశంకర్-భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అంబేద్కర్ పై హోంమంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజాసంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, కెవిపిఎస్ జిల్లా ప్రజాసంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో 200మంది విద్యార్థులతో నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు.. బొడ్డు స్మరణ కుమ్మరి రాజు, ఆత్కూరి శ్రీధర్, ఆత్కూరి శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ... మూడు రోజుల క్రితం పార్లమెంటు సమావేశాలు జరిగిన సందర్భంలో అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు సంబంధించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే బర్త్ రఫ్ ఆఫ్ చేయాలని అన్నారు. తక్షణమే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భారత దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలన్నారు. దేశంలో బడుగు, బలహీన వర్గాల మధ్య కులం మతం పేరిటగా చిచ్చు పెడుతూ దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కుట్రలు మానుకోవాలన్నారు. రాజ్యాంగం ద్వారా నేడు కేంద్రంలో హోం శాఖ మంత్రి పదవి అనుభవిస్తున్న అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువస్తూ విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు.

వాజేడు : అంబేద్కర్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోమ్ మంత్రి అమి త్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్ డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ హోమ్‌మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది అంబేద్కర్‌పై మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాదిమంది అణగారినవర్గాల వారికి జరిగిన అవమానమని అన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ప్రజల నుంచి పెరు గుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పని చేస్తున్నా యన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్, బీజేపీ తరచుగా వ్యక్తం చేసే అసహనం.. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ పో రాడి నడిపిన ఉద్యమాలు, ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తోంద న్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బచ్చల కృష్ణబాబు, డీవై ఎఫ్ఐ మండల అధ్యక్షులు పూనెం కృష్ణబాబు, ఐద్వా జిల్లా అధ్యక్షులు బచ్చల సౌ మ్య, సీపీఐ(ఎం) మండల నాయకురాలు పెదం రమాదేవి, జెజ్జరీ ఆదినారాయణ, సీత తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి : సీపీఐ(ఎం)

మంగపేట : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాగటి చిన్న, సీనియర్ నాయకులు ఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి వారు మాట్లాడారు. రాజ్యాంగ స్ఫూర్తికి భంగం కలిగించేలా మాట్లాడిన అమిత్‌షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.మతం, కులం పేరిట దాడులకు పాల్ప డుతూ ఉంటే దేశ ప్రజలు చూస్తూ ఊరుకోరని సరైన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. మండల నాయకులు ముత్యాలు, జాన శేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వెంటనే రాజీనామా చేయాలి : సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ

ములుగు : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలనీ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నారు. అంబేద్కర్ పై పార్లమెంటు రాజ్యసభ సమావేశాలలో అమిత్ షా చులకనగా మాట్లాడడంను నిరసిస్తూ సీపీఐ(ఎం) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో అమిత్ షా దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజాస్వామ్యంకు వ్యతిరేకంగా మాట్లాడిన వారందరినీ ఆయా పదవుల నుంచి తొలగించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ఎండి సద్దాం హుస్సేన్, జన్ను దేవేందర్, దెబ్బకట్ల శోభన్, కొడపాక చంటి, లక్ష్మణ్, రాకేష్, సాయిచరణ్ ,అశోక్, వీరస్వామి పాల్గొన్నారు.

అమిత్ షా బహిరంగక్షమాపణ చెప్పాలి

ఏటూరునాగారం ఐటీడీఏ : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ధర్మ సమాజ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు సురేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పార్లమెంటు వేదికగా అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేయడం సరికాదన్నారు. వెంటనే తన మాటలను వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. పార్టీ నాయకులు చరణ్, ఏటూరునాగారం మండల అధ్యక్షుడు రాజశేఖర్, కిషోర్, వెంకటేష్ యాదవ్, సంతోష్ రాజేష్ స్టూడెంట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

అమిత్ షాను భర్తరఫ్ చేయాలి

మల్హర్‌రావు : పార్లమెంటు సమావేశాల్లో అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్ షాను భర్తరఫ్ చేయాలని మంథని నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాజబాబు, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలో వారు నిరసన తెలిపి మాట్లాడారు. తుడుం దెబ్బ జయ శంకర్ భూపాలపల్లి సంఘ జిల్లా ఉపాధ్యక్షులు పోసయ్య, దళిత సంఘ నాయకులు కాల్వల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి



- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

న్యూట్రిషన్ సమస్య పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ, విద్యా, వైద్య, గ్రామీణాభివృద్ధి, పౌర సరఫరాలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో జిల్లా స్థాయి న్యూట్రిషన్ కమిటి సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ... పిల్లలు, గర్భిణులు, పాలిచ్చే తల్లుల ఆరోగ్య పరిస్థితులు, పోషకాహార లోపాలు, వాటి పరిష్కారాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. చిన్నారుల, గరిజేల, బాలింతల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఆరోగ్య క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు పోషకాహారం పై అవగాహన కల్పించాలన్నారు. పిల్లల తల్లుల కోసం ప్రత్యేక శిక్షణా శిబిరాలను నిర్వహించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం పంపిణీ, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, ఆరోగ్య బృందాల ద్వారా హెల్త్ క్యాంపులు నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గత సంవత్సరం పోషన్ వాటికలో భాగంగా జిల్లాలో 31 అంగన్వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. కిచెన్ గార్డెన్స్ ఏర్పాటుపై జాబితా ఇవ్వాలని సూచించారు. నులిపురుగుల వల్ల చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలు వస్తుంటాయని వైద్యుల సలహాలు, సూచనాలతో డి వార్మింగ్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. అస్పిరేషనల్ డిస్ట్రిక్ లలో భాగంగా మన జిల్లా దేశంలోనే 12వ స్థానంలో ఉందని, కేటాయించిన 6 యాస్పిరేషన్ పారామీటర్ల లో ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర స్థాయిలో అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, విద్యాశాఖ అధికారి రాజేందర్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డిఆర్డీఓ నరేష్, సిపిఓ బాబురావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, ఆర్డీవో మంగీలాల్, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ యోచన తదితరులు పాల్గొన్నారు.

టస్సార్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-భూపాలపల్లి

టస్సార్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సెరికల్చర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. టస్సార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నివేదిక అందించాలని ఆదేశించారు. టస్సార్ పట్టుకు మార్కెట్ లో డిమాండ్ ఉన్నప్పటికీ అనుకున్న మేరకు మార్కెటింగ్ జరగడం లేదన్నారు. మార్కెటింగ్ పెంచడానికి తీసుకో వాల్సిన చర్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టస్సార్ చేనేత వస్త్ర కార్మికులకు ఇచ్చే రాయితీలను అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. టస్సార్ పట్టు కాయలు ఎండబెట్టుటకు కావాల్సిన ఫ్లాట్ ఫారాల నిర్మాణానికి కావలసిన పాలనా పరమైన అనుమతులకు నివేదిక ఇవ్వాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక మహిళా బృందాలకు టస్సార్ పట్టు దారం తీయుటలో శిక్షణా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సెరికల్చర్ జాయింట్ డైరెక్టర్ అనసూయ, హార్టికల్చర్ అధికారి సునీల్, సూపరిండెంట్ రాజు, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దే...

- కేటీఆర్ పై పెట్టిన కేసులను ఎత్తివేయాలి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌పై ఏసీబీ పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర వెంకటరమణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను అంతర్జాతీయస్థాయి నగరాల జాబితాలో చేర్చిన ఘనత కేటీఆర్‌దని అన్నారు. ప్రైవేట్ సంస్థ ద్వారా ఫార్ములా ఈ కార్ రేసును నిర్వహించాలని చూశామని అన్నారు. అనివార్య కారణాల వల్ల ప్రైవేట్ సంస్థ ఈ కార్ రేసు నుండి తప్పుకుంటే, ఫార్ములా ఈ కార్ రేసు ఎక్కడ హైదరాబాద్ నుండి వెళ్ళిపోతుందనే ఉద్దేశ్యంతో హెచ్ఎండిఏ చట్టాల పరిధిలోనే ఫార్ములా ఈ కారు రేసుకి నిధులు కేటాయించినట్టు చెప్పారు. ఫార్ములా ఈ కార్ రేసు ద్వారా హైదరాబాద్ ఇమేజ్ అంతర్జాతీయస్థాయికి పెరిగిందన్నారు. తెలంగాణకు గ్రాండ్ ఇమేజ్‌తో పాటు ఆర్థికపరంగా రూ. 700 కోట్ల లాభం వచ్చిందని తెలిపారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన 6 గ్యారెంటీల గురించి ఎప్పుడూ ప్రశ్నించిన డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతున్నాడని మండిపడ్డారు. అనంతరం పోలీసులు ధర్నాలు విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు, కౌన్సిలర్లు బానోతు రజిత, ఎడ్ల మౌనిక శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.





జిల్లా ప్రథమస్థానంలో ఉండేలా కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ - ములుగు

టీఎన్జీవోస్ యూనియన్ మలుగు జిల్లా కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర ప్రారంభించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలు రాజు అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగస్తులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలను అమలుపరచుటలో ముందంజలో ఉంచాలన్నారు. జిల్లాను ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని కోరారు. ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ యూనియన్‌కి భవనాన్ని కేటాయించినందుకు, కలెక్టర్ స్వయంగా వచ్చి ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ కార్యదర్శి మేడి చైతన్య, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ షఫీ సర్కార్, కోశాధికారి భూక్యలాల్ నాయక్, కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రెటరీ శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ, రాంగోపాల్, సునీత, శ్రీవాణి, సరిత, జైసింత, ఆర్గనైజ్ సెక్రెటరీ, ప్రదీపు అనీల్, ప్రశాంత్, ఉదయ్ కుమార్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సిహెచ్ రాజు, టీఎన్జీవోస్ నాయకులు పాల్గొన్నారు.

అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దు :ఎస్సై

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటిడిఏ

గుర్తుతెలియని వ్యక్తులకు ఆశ్రయం కల్పించరాదని ఎస్ఐ తాజుద్దీన్ గ్రామస్తులకు తెలిపారు. జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు తాళ్లగడ్డ మానస పెళ్లి బస్టాండ్ ప్రాంతాల్లోని ప్రతి ఇంటిని పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. గృహాల్లో నివసించే వారి ఆధార్ కార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుర్తుతెలియని వారికి ఇండ్లు అద్దెకి ఇవ్వరాదని సూచించారు. అనుమానస్పదంగా ఎవరైనా సంచరించినట్లు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట



బిర్లా శక్తి సిమెంట్ డిస్ట్రిబ్యూటర్ నిరంజన్‌రావు 60 స్కూల్ బ్యాగులను విద్యార్థులకు బహుమతిగా అందజేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదివే 60 మంది విద్యార్థులకు సుమారు 60 వేల రూపాయల విలువ చేసే బ్యాగులను మండల విద్యాధికారి గొంది దివాకర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు బ్యాగులను బహుకరించిన నిరంజన్ రావు ను పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అన్నమేరి, రేణుక, సుగుణాదేవి, వనజ, అంజలి, వెంకటలక్ష్మి పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి



మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం బాలికలకు శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తు న్నదని అన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులతోపాటు పౌష్టికాహారం కాస్మోటిక్ డైట్ తదితర వాటికి పూర్తిస్థాయిలో చార్జీలు అందిస్తున్నదని వివరించారు. దీంతో బాలికలు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత చదువులు చదవాలని సూచించారు. ప్రస్తుతం జరగబోయే పదవ తరగతి పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలిచేలా విద్యార్థులు చదవాలని ప్రోత్సహించారు. 10/10 జీపీఏ రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పుష్పనీల ఉపాధ్యాయులు పోరిక శంకర్, వెంకటేశ్వర్లు, కేజీబీవీ ఉపాధ్యాయినిలు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని విద్యాశాఖ సమగ్ర శిక్షా విభాగం కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరుకుంది. పోతపోతరాజుల వేషాదరణ, బోనాలతో సమగ్ర శిక్ష ఉద్యోగులు భారీ ర్యాలీ తీశారు. చిట్యాల, టేకుమట్లకు చెందిన కుమార్, భాస్క ర్ పోతరాజుల వేషాధనలు ఆకట్టుకున్నాయి. స్పెషల్ ఆఫీసర్లు చల్ల సునీత, నాగపురి స్వప్న చంద్రకళ, కనక లక్ష్మి నెత్తిన బోనాలు ఎత్తుకొని భూపాలపల్లి రోడ్డు మైసమ్మ ఆలయం వద్దకు సమగ్ర శిక్ష ఉద్యోగులతో ర్యాలీగా వెళ్లారు. ఎన్నికల ముందుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రేగుల సహదేవ్, కంకల రాజయ్య, క్రాంతికుమార్, జానకి రామ్ హాజరై మాట్లాడుతూ... గత 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2023లో వరంగల్లో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళనకు అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సంఘీభావం ప్రకటించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని మాటిచ్చారని తెలిపారు. ఏడాది పూర్తయినా సీఎం పట్టించుకోకవడం దారుణమన్నారు. ప్రభుత్వం స్పందించి అసెంబ్లీ సమావేశాల్లో 19,600 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ చేసేవారికి రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్. అధ్యక్ష, కార్యదర్శి ఎండీ చాంద్ పాషా, తోకల వేణు, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత,ఎస్ వో మనోరమ,మహేందర్, సుదర్శన్, చంద్రకళ, తిరుపతి, రాజు, నరేష్, శ్రీనివాస్, ఆసిఫ్ సభ్యులు పాల్గొన్నారు.

ముగ్గులు వేసి నిరసన తెలిపిన సమగ్ర శిక్షా ఉద్యోగులు

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో విద్యాశాఖకు అనుబంధంగా ఉన్న సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు శుక్రవారం జిల్లా కేంద్రంలో 11వ రోజు నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా ముగ్గులు వేసి నిరసన తెలిపారు. సమగ్ర శిక్షా ఉద్యోగస్తులకు తక్షణమే పే స్కేల్ ఇచ్చి రెగ్యులర్ చేయాలని తెలిపారు. ఈమేరకు రేపటిలోగా అసెంబ్లీలో తీర్మానం చేసి జీవో ఇవ్వాలని, లేదంటే నిరవధిక సమ్మె కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా,మహిళ అధ్యక్షులు జీవనప్రియ,ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత,రమేష్ సమన్వయకర్తలు స్వాతి,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం

ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపిడివో జలంధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో ని బండ్ల గూడెం గ్రామంలో కస్తూర్బాగాంధీ బాలికల వసతిగృహంలో చదివే విద్యార్థులకు చలికాలంను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన దుప్పట్లను విద్యార్థులకు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.జలందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వినియోగించుకొని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.విష్ణుమూర్తి కెజిబివి ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, కెజిబివి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ పండుగకు రూ.10వేల విరాళం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కళ్లెం గ్రామంలోని బేడ బుడగ జంగాల కాలనీలో ఉన్నటువంటి చర్చిలో క్రిస్మస్ పండుగ వేడుకలకుగాను రూ.10వేల విరాళం గా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు శుక్రవారం బేడ బుడగ జంగాల సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

కొత్త ఆర్ఓఆర్ చట్టంతో రైతులకుమేలు

నవతెలంగాణ లింగాలఘణపురం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించిన తెలంగాణ భూభారతి భూమి హక్కుల రికార్డు కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు మట్టపల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రకటన తెలిపారు కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం రైతుల చుట్టం అనే నినాదంతో భూధర్, గ్రామస్థాయిలోని రెవెన్యూ సేవలు చట్టబద్ధ హక్కుల నమోదు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం సాదా బైనామాల క్రమబద్ధీకరణ పకడ్బందీగా మెడిటేషన్ భూ రికార్డుల సవరణ భూ హక్కుల కల్పన ద్వారా తెలంగాణ రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కొడకండ్ల



బైకు అదుపుతప్పి రోడ్డు కింద చెట్ల పొదల్లో పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని హక్తీస్ తండా సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. మృతుడుయాదాద్రి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన యువకుడు పెయింటింగ్ వేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడని అతనికి భార్య ఒక కుమారుడు ఒక కూతురు ఉన్నారు.

సూరారం సర్పంచ్ స్థానం ఎస్సీలకు కేటాయించాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని సూరారం గ్రామానికి సర్పంచి ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని గ్రామ దళితులు విజ్ఞప్తి చేస్తున్నారు. మండలంలోని సూరారం గ్రామంలోని దళితులు అందరూ కలిసి హైదరాబాదులోని సీఎం క్యాంప్ ఆఫీసులో ప్రజావాణిలో సూరారం గ్రామ దళితులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూరారం గ్రామపంచాయతీ అయినప్పటినుండి ఎస్సీ రిజర్వేషన్ కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 40 ఏళ్లయిన దళితులకు సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ రాలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో పాలకులు కల్పించుకొని సూరారం గ్రామాన్ని ఎస్సి రిజర్వేషన్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దళితులకు ఎస్సీ రిజర్వేషన్ అందని ద్రాక్షల మారిపోయిందని వాపోయారు. ప్రజావాణిలో స్పందించి జిల్లా డిపిఒకు పంపిస్తామని వివరించడం జరిగిందని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో సర్పంచ్ స్థానం ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ కాసర్ల రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏదునూరి అయోధ్య ఆకస్మిక మరణించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య అయోధ్య మతి దేహం పై పూలమాలలు వేసి శుక్రవారం నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితోపాటు పార్టీ నాయకులు కేమిడి యాదగిరి, భాగ్యలక్ష్మి, వీరయ్య, సత్యనారాయణ, వెంకటేష్, శ్రీవారి, శ్రీనివాస్, చంద్రయ్య ,లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

జీఐఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా తండ రమేష్

నవతెలంగాణ-కొడకండ్ల

గౌడ ఐక్య సాధన సమితి జిల్లా అధ్యక్షునిగా మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన తండా రమేష్‌గౌడ్‌ను నియమిస్తూ శుక్రవారం గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా మండల గ్రామ గౌడ ఐక్య సాధన సమితి సభ్యులందరికీ ఆయన కతజ్ఞతలు తెలియజేశారు.

అమిత్ షామాపణలు చెప్పాల్సిందే

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన హోంమంత్రి అమిత్ షామాపణలు చెప్పాలని లేనిపక్షంలో ప్రధానమంత్రి మోడీ జోక్యం చేసుకొని ఆయనను మంత్రి పదవి నుండి తొలగించాలని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను బట్టి ఆయనకు రాజ్యాంగం పట్ల గౌరవం, మర్యాద లేదని అర్థమవుతుందని, దేశ ప్రజలకు ఆయన బేషరతిగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

పద్మశాలీ సంయుక్త కార్యదర్శికి బాలరాజుకు సన్మానం

నవతెలంగాణ-బచ్చన్నపేట



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రటరీగా నియమితులైన గుర్రపు బాలరాజును మండల కాంగ్రెస్ నాయకులు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సూత్రమే రామకృష్ణ దిడిగా రమేష్ దేవరకొండ రమేష్ జంగిడి సిద్దులు, అవధూత శ్రీనివాస్, భేతి కృష్ణమూర్తి, పెనుబల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ సోయన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కౌన్సిల్ సమావేశం యాకుబ్ పాషా అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీని వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు యాసింగి రుణాలను వెంటనే ఇవ్వాలి. ఎకరాకు 7000 రూపాయలు చెల్లించాలని కోరారు .ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి.సిపిఐ పార్టీ ఏర్పడి 99 సంవత్సరాలు దాటి 100 సంవత్సరం అడుగు పెడుతున్నదని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి గ్రామంలో సిపిఐ గ్రామ కార్యదర్శి ఉత్సవ నిర్వహించాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం . ప్రభుత్వం హామీలను నెరవేర్చాలని లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎండి జాఫర్, బుచ్చయ్య చంద్రమౌళి, దూడయ్య, సమ్మయ్య, పాల్గొన్నారు.

సమస్యలు టిజిఆర్ఎస్ఎతో పరిష్కారం

నవతెలంగాణ-శాయంపేట



రెవెన్యూ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టిజిఆర్ఎసఎ)తో పరిష్కరిస్తామని ఆ యూనియన్ జిల్లా ఇంచార్జ్, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ ఎం.రంజిత్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ కాల్వల సత్యనారాయణతో పాటు, రెవెన్యూ ఉద్యోగులకు టి జి ఆర్ ఎస్ఎపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆఫీస్ సబార్డినేట్ నుండి డిప్యూటీ తహసిల్దార్ వరకు అన్ని కేటగిరీలకు ఈ సంఘంలో ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. వీఆర్వో వ్యవస్థ రద్దుతో మండల రెవెన్యూ ఆఫీసర్ల మీద పని ఒత్తిడి పెరుగుతుందన్నారు. అటెండర్‌స్థాయి వారికి కూడా జిల్లాలు దాటి జోనల్ స్థాయిలో బదిలీలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీటీలు నాగేంద్రప్రసాద్, రమేష్, ప్రభావతి, ఆర్ఐ శ్రీధర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

అక్రమ నిర్బంధాలకు అంబాసిడర్ రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అటకెక్కాయని, అక్రమకేసులు, అరెస్టులు, వేధింపుల పరిపాలనతో అక్రమ నిర్బంధాలకు అంబాసిడర్ "రేవంత్ రెడ్డి" మారాడని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ధ్వజమెత్తారు. శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని చిల్లరగత్తం చేస్తూ, రైతులను, ప్రజానీకాన్ని మోసం చేస్తున్నదని, మార్పు పేరిట ప్రజలను తెలంగాణ అస్తిత్వాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నదని దుయ్యబట్టారు. లక్షా 27వేల కోట్ల అప్పు చేసి, సీఎం ఏఒక్క కొత్త పథకం తేలేదని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల కుమార్, మండల అధ్యక్షులు మాచర్ల గణే ష్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు సురేష్ కుమార్,అక్కిరెడ్డి ఆగారెడ్డి, మునిగెల రాజు, నా గపూరి పావని, కాసర్లపూడి లక్ష్మి, కనకం గణేష్, గుర్రంశంకర్, కుంభం కుమారస్వామి, ప్రసాద్ బాబు, గాదె రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

- **జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



నవతెలంగాణ-జనగామ

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి అని సర్వేయర్లను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. శుక్రవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది? రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు? ఆన్లైన్ లో ఎన్ని కుటుంబాల వివరాలను నమోదు చేశారని? సర్వేయర్ లను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని, సర్వే పూర్తయ్యాక ప్రతి ఇంటి నంబర్ లను రాసుకోవాలని, తద్వారా సర్వేయర్ లు తికమక పడకుండా ఆయా ఇళ్లలో సర్వే పూర్తయినట్లు తెలుస్తుందన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ధి చేకూర్చేందుకు దరఖాస్తు చేసుకున్న వారి సమగ్ర వివరాలను సేకరించి, తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా ఆన్లైన్ నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం అదే మండలంలోని ఖిలాషాపూర్ గ్రామ పంచాయతీలో కొనసాగుతోన్న ఈ సర్వే సరళిని పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి, ఎంత మంది ఇంట్లో ఉంటారు? ఇది సొంత ఇల్లేనా? ఇక్కడే కొత్త ఇల్లు కట్టుకుంటారా? లేదంటే వేరే ఎక్కడైనా ఏమైనా నివేశన స్థలం ఉందా? ఎన్ని గజాలు ఉంది? అని తదితర అంశాలపై క్లుప్తంగా వివరాలను సేకరించి, సర్వేయర్ లతో యాప్ లో నమోదు చేయించారు. దరఖాస్తుదారుల ఇంటి చిత్రాలను స్పష్టంగా తీసి, అప్లోడ్ చేయాలని, స్థలం, ఇంటికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వివరాల నమోదులోఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఈ సర్వే ప్రక్రియలో వేగం పెంచి, త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ హసిమ్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానపరిచిన అమీత్‌షాను బర్తరఫ్ చేయాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్**



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానపరిచిన అమీషాకు హెూంమంత్రిగా కొనసాగే అర్హత లేదని, తక్షణమే బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ అన్నారు. నియోజక వర్గ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత పార్లమెంటు చరిత్రలో బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాతపై వ్యంగ్యంగా మాట్లాడటం హేయమైన చర్యగా అభివర్ణించారు. బీజేపీ మనువాద ధోరణి మరోసారి పార్లమెంటు సాక్షిగా బయట పడిందన్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం పార్లమెంటు ప్రతిష్టను అగౌరవపరచడం రాజ్యాంగ విలువలను అవమానించడమే అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై ప్రమాణంచేసి పదవి అనుభవించడం, అలాంటి గొప్ప మహానుభావుని అవమానించడం అవహేళన చేయడం బిజెపి రాజనీతికి నిదర్శనమన్నారు. అదానీ కుంభకోణాలు బయటపడకుండా ఉంచేందుకు జమిలి ఎన్నికలనే కొత్త ఏజెండాను దేశ ప్రజల ముందుకు తీసుకురావడం అవినీతిపరులను కాపాడడం కోసమే అన్నారు. దేశ ప్రజలను మరింత దారిద్రంలోకి దిగజార్చే ప్రయత్నంలో భాగమే జమిలి ఎన్నికలన్నారు. ప్రజా సమస్యల ఎజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంట్ సమావేశాల సమయం వధా, సరైంది కాదన్నారు. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ ఇందుకు కారకుడని విమర్శించారు. యావత్ భారత సమాజాన్ని అవమానపరిచే విధంగా అంబేద్కర్ ని అవమానపరిచే వ్యాఖ్యలపై, బర్తరఫ్ చేసి, మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలపై చర్చించకుండా వ్యక్తిగత దూషణను చేసుకుంటూ విలువైన సమయాన్ని వధా సరైంది కాదన్నారు. జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 27,28 తేదీలలో స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో జరగనున్న సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభల్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మొదటి రోజున 27న మండల కేంద్రంలో బహిరంగ సభ జరుగుతుందని, ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం హాజరు అవుతారని పేర్కొన్నారు.

ఈ సమావేశం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అధ్యక్షతన జరుగగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, రాపర్తి సోమయ్య సాంబరాజు యాదగిరి, సింగారపు రమేష్, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, కోడేపాక యాకయ్య, సుంచు విజేందర్, జోగు ప్రకాష్, పొత్కనూరి ఉపేందర్, బెల్లంకొండ వెంకటేష్, చిట్యాల సోమన్న, పొదల నాగరాజు, శభానా, తదితరులు పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్

నవతెలంగాణ-జనగామ

ఈనెల 28,29 30 తేదీల్లో నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్ జిల్లా నాయకులతో కలిసి జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాల నిర్వహిస్తున్న అన్నారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు ,మడూరి వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే యుటిఎఫ్ రాష్ట్ర 6వ విద్య, వైజ్ఞానిక మహాసభలను నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందన్నారు. రాబోయే కాలానికి ప్రభుత్వ విద్యా రంగం, ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్లు భవనాలశాఖ మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.జంగయ్య, చావ రవి లు హాజరవుతారని తెలియజేశారు. భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతుంది ? అనే అంశంపై ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ ప్రసంగం ఉంటుందని తెలియజేశారు.అలాగే విద్యలో రాజ్యాంగ విలువలు"అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూ ర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్ ప్రసంగం ఉంటుందని తెలియజేశారు.

'జాతీయ విద్యా విధానం-ప్రభుత్వ విద్యపై ప్రభావం'అనే అంశంపై ఎస్ఎఫ్ఐ జేఎన్‌యు జాయింట్ సెక్రెటరీ కుమారి అయిషీ గోష్ ప్రసంగం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జనగామ



జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పెద్దసంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు, చంద్రశేఖర్ రావు,వెంకటేష్,ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు కష్ణ ,కష్ణమూర్తి, సుధాకర్, కమిటి సభ్యులు గోవర్ధన్ రెడ్డి ,కనకయ్య ,ఆగయ్య శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, నాగరాజు మహేష్ ,జంపయ్య ,నర్సింహులు ,భాస్కర్ అహ్మద్ పాషా, శ్రీనివాస్, యాదగిరి, మర్రెడ్డి, వేణుమాధవ్ నవీన్‌లు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

బచ్చన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు ఉద్యోగుల కు బకాయి పడ్డ నాలుగు విడతల కరువుభత్యం వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదు లో భాగంగా బచ్చన్నపేట మోడల్ స్కూల్ లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక గ్యారెంటీలను హామీలనుఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది సంబురాలు జరుపుతున్నారని అయితే విద్యారంగ సమస్యలు అనేకం ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లాఅధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్, జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, నాయకులు సుధాకర్‌తో పాటు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్ఈడి టీవీని బహుకరించిన నర్సయ్య

నవతెలంగాణ-బచ్చన్నపేట



విఎస్ఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలకు ప్రముఖ వ్యాపార వేత్త దాస నర్సయ్య ఎల్ఈడి టీవీ బహుకరించారు.శుక్రవారం మండలంలోని విఎస్ఆర్ నగర్ గ్రామంలోని విఎస్ఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ప్రముఖ వ్యాపారవేత్త దాస నర్సయ్య వారి కుమారుడు దాస అరుణ్ తేజ జన్మదిన సందర్భంగా పాఠశాలకు 40 ఇంచుల కలర్ స్మార్ట్ ఫోన్ ఎల్ఈడి టీవీని బహుకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, కాంప్లెక్స్ హెచ్ఎం పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాల బలోపేతానికి ఇలాంటి దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా నర్సయ్యకు అభినందనలు తెలుపుతూ అరుణ్ తేజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీవీని బహుకరించిన దాస నర్సయ్య, హెచ్ఎం దాస్యంవెంకటకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పసునల రమేష్, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ దీపారాణి, కట్కూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్ హజీరా, పాఠశాల ఉపాధ్యాయులు పి. రాజేందర్ కుమార్, టీవీ దాత శ్రీ దాస నర్సయ్య, దాసఅరుణ్ తేజ్,విఎస్ఆర్ నగర్ గ్రామస్థులు, పాఠశాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-హసన్‌పర్తి

నేడు హసన్ పర్తి మండలం చింతగట్టు సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని టీజీఎన్ పిడిసిఎల్ హనుమకొండ రూరల్ డిఇ సామ్య నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.చింతగట్టు సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో సబ్ స్టేషన్ మరమ్మత్తుల దష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు,వినియోగదారులు సహకరించగలరని ఆయన కోరారు.

ఆటో డ్రైవర్ల పొట్ట కొడుతున్న ప్రభుత్వం

నవతెలంగాణ-ఆత్మకూరు

మా లక్ష్మి పథకం పెట్టి మహిళలకు ఫ్రీ బస్సు నడిపిస్తూ రేవంత్ ప్రభుత్వం నిరుపేదలైన ఆటో డ్రైవర్ల పొట్ట కొడుతుందని చెన్నకేశవ ఆటో యూనియన్ అధ్యక్షులు ఉడుత రాజేందర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఆటో జేఏసీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు శుక్రవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం తలపెట్టారు. ఈ కార్యక్రమానికి మండలంలోని నీరు కుళ్ళు గ్రామం లోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆటో యూనియన్ కార్యవర్గ సభ్యులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా ఆత్మకూరు పోలీసులు వారిని శుక్రవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ అక్రమ అరె స్టులకు భయపడేది లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచించి మాలక్ష్మీ పథకాన్ని రద్దుచేసి ఆటోడ్రైవర్లను ఆదుకోవాలని కోరారు. పోలీసులు అరెస్ట్ చేసినవారిలో సిలివేరు శ్రీనివాస్ అర్షం మధు, చల్లకృష్ణ, నర్రా రాజు తదితరులు ఉన్నారు.

మున్సిపాలిటీ ప్రకటనపై హర్షం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఎట్టకేలకు స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజల మున్సిపాలిటీ కల ఫలించింది. ఘన్‌పూర్ మున్సిపాలిటీపై శుక్రవారం అసెంబ్లీలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించడంతో పట్టణ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో మునిసిపాలిటీ ఏర్పాటైందని పార్టీ శ్రేణులు, ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తూ గ్రామ పంచాయితీ ఎదుట బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినివాళులర్పించి ఎమ్మెల్యే కడియంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బెలిదే వెంకన్న, పోగుల సారంగపాణి, బూర్ల శంకర్, మాజీ ఎంపిటిసి గన్ను నర్సింహులు, మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, డైరెక్టర్ చింతఎల్లయ్య, నాయకులు కొలిపాక సతీష్, నీలశ్రీధర్, బొల్లు లక్ష్మీ, నీరటి ప్రభాకర్, నీల గట్టయ్య, గట్టు రమేష్, నీల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లా కోర్టు ఏజీపీగా చంద్రశేఖర్

నవతెలంగాణ-పాలకుర్తి



జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వల్మిడి గ్రామానికి అరుదైన గౌరవం దక్కింది. వల్మిడికి చెందిన ప్రముఖ న్యాయవాది చెరుకు చంద్రశేఖర్ గౌడ్ ను రాష్ట్ర ప్రభుత్వం జనగామ జిల్లా కోర్టు ఏజీపీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర న్యాయ వ్యవహారాల కార్యదర్శి ఆర్.తిరుపతి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జనగామ జిల్లా కోర్టు ఏర్పడిన నాటి నుండి పాలకుర్తి ప్రాంతానికి జిల్లా కోర్టు ఏజీపీగా అవకాశం దగ్గర ఇదే మొదటిసారి. వల్మిడికి చెందిన న్యాయవాది చెరుకు చంద్రశేఖర్‌గౌడ్ మండలంలోని ముత్తారం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి, కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్, తొర్రూరు సాయిరాం డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తిచేసుకుని పట్టా పొందాడు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ న్యాయ కళాశాలలో న్యాయవిద్యను పూర్తి చేశారు. కేయూలో ఎంఎ చదివి బార్ కౌన్సిల్లో పేరు నమోదు చేసుకొని 2013 నుంచి జనగామ జిల్లా కోర్టులో న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించారు. పదో తరగతి చదువుతున్న రోజుల్లోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆకర్షితుడై రాష్ట్ర సాధన మలిదశ పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. 2001 నుంచి స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఉద్యమకాలంలో అనేక పోరాటాల్లో క్రియాశీలపాత్ర పోషించారు. అప్పటి ప్రభుత్వం ఉద్యమకారులపై నిర్బంధకాండ కొనసాగించినా ఏనాడూ భయపడకుండా ముందుకు సాగారు. 2001 నుంచి నేటి వరకు నిబద్ధతతో మచ్చలేని నాయకుడిగా ఎదిగారు. న్యాయ అంశాలపై మంచి పట్టున్న చంద్రశేఖర్‌గౌడ్ కక్షిదారుల కేసులు, సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు.

ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తనకు అప్పగించిన విధులను ఎలాంటి పక్షపాతం, తారతమ్యం లేకుండా నిర్వర్తిస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి, న్యాయాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏజీపీ పదవి రావడానికి సహకరించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలకుకృతజ్ఞతలు తెలిపారు. పాలకుర్తి ప్రాంతానికి అరుదైన గౌరవం దక్కడం ఆనందంగా ఉందన్నారు.

28 నుండి 31 వరకు ఏపీజీవీబీ సేవలు బంద్

నవతెలంగాణ-తరిగొప్పుల

డిసెంబర్ 28 నుండి 31 వరకు ఏపీజీవీబీ సేవలు బంద్ కానున్నాయని మండల కేంద్రంలో గల ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పేరును తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా నామ కరణం చేయడంతో ఖాతాదారులకు బ్యాంకు సేవలను జనవరి 1 నుండి అందిస్తామని తెలిపారు. ఒకే రాష్ట్రానికి ఒకే బ్యాంకు అనే కేంద్ర నిర్ణయంతో కేంద్ర ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు స్థానంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా నామకరణం చేస్తున్నారని తెలిపారు. 28 నుండి 31వరకు బ్యాంకు సేవలు నిలిపివేయడంతో ఖాతాదారులు బ్యాంకు అధికారులకు సహకరించాలని సూచించారు. ఏవైనా లావాదేవీలు ఉంటే 28 లోపు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే మా ఊరికి రావాలి

పల్లె ప్రజల మనోగతం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచింది. ఎన్నికల ముందు గ్రామాలకు అనేకమార్లు పర్యటించిన రాజకీయ నాయకులు ఎన్నికల అనంతరం కనిపించకపోయారని గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటు న్నారు. ఎన్నికలలో ఓడిపోయిన పార్టీ రాజకీయ నాయకులు నిరాశతో కనిపించకపోగా గెలుపొందిన పార్టీ ప్రజా ప్రతినిధులు కూడా గ్రామసందర్శన కరువైపోయింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ శాస నసభ్యులుగా గెలుపొందిన మామిండ్ల యశస్వినిరెడ్డి పల్లెలకు వస్తే తమ సమస్యలు చెప్పుకుందామని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

ఆర్థికపరమైన సమస్యలే కాకుండా బడ్జెట్ అవసరంలేని సమస్యలు కూడా గ్రామాల్లో సామాజిక అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయి. వికలాంగుల పెన్షన్‌కు సంబంధించి సదరం క్యాంపు సర్టిఫికేట్ పొందిన వారికి రెండేళ్ల కాల పరిమితికి సర్టిఫికెట్ ఇచ్చినప్పటికీ ఈ లోగా పెన్షన్ మంజూరు కాకపోగా, మళ్లీ సదరన్ క్యాంప్ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేయగా వెబ్ సైట్లో సర్టిఫికేట్ ఉన్నట్లు వస్తుందని లబ్ధిదారులు వాపోతున్నారు. భార్యాభర్తలలో పెన్షన్ పొందిన వ్యక్తి చనిపోతే స్పౌస్ ల లో ఇంకొకరికి బదిలీ చేయుటకు కూడా నెలలు గడుస్తున్న పరిస్థితి నెలకొంటుందని సంబంధిత లబ్ధిదారులు ఆవేదన చెందుతు న్నారు. వివిధ శాఖలకు సంబం ధించిన అధికారులతో ఎమ్మెల్యే గ్రామ సందర్శన చేసినట్లయితే గ్రామంలోని పారిశుద్ధ్యం, పాఠశాలల పనితీరు అధ్యయనం చేసే అవకా శం ఉంటుంది. కొన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలిపెట్టిన పనుల పరిశీలన చేసే అవకాశం వుంటుంటుంది. కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి సంక్షేమ పథకాల నాణ్యత ప్రమాణాలు లేని చోట అధికారులతో అక్కడికక్కడే పరిష్కరించే అవకాశం కూడా ఏర్పడుతుంది.

ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు రాలేక ...

ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు రాలేక సాధారణ పౌరులు, వృద్ధులు, వికలాంగులు వారి సమస్యలు చెప్పుకోలేక మదనపడుతున్న పరిస్థితి ఉందని వారు పేర్కొంటున్నారు.

కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే చూస్తూ ఊరుకోం...

కేటీఆర్ పై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నాం..

విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

నవతెలంగాణ- మరిపెడ



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులను నమోదు చేయడం సరైంది కాదని, ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసులో నాన్‌బెలబుల్ కేసుల్లో ఇరికించడం అన్యాయమని, ఆయనపై అరెస్ట్ వారెంట్ జారీ చేస్తే చూస్తూ ఊరుకోమని మాజీ మంత్రి, డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక గుడిపూడి నవీన్ గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో లగచర్ల గిరిజనుల భూములను బలవంతంగా గుంజుకోవాలని ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు. హుస్సేన్ సాగర్ సుందరీకరణ చేస్తామని, హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసి వారిని నిరాశయులుగా చేశారని రెడ్యానాయక్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ గ్యారంటీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. ఒకవేళ కేటీఆర్ ను అరెస్ట్‌చేయాలని ప్రభుత్వం గుడ్డిగా ఆలోచిస్తే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని. రాష్ట్రాన్ని స్తంభింపచేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈసమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గూగులోత్ రాంబాబునాయక్, తేజావత్ రవీందర్‌నాయక్, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, ఎంపీటీసీ తాళ్లపల్లి రఘు, మాజీ సర్పంచ్ దుస్స నర్సయ్య, జిల్లా నాయకులు ఎండీ.అయుబ్ పాషా, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ గోల్కొండ వెంకన్న, పేపర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

రేవంత్ సర్కార్ ఆగడాలను అడ్డుకుంటాం

టీఆర్ఎస్ నాయకుల విమర్శ

నవతెలంగాణ-మహబూబాబాద్



ఫార్ములా - ఈ కార్ రేసింగ్ లో అవకతవకలకు పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వం పెట్టిన కేసు అక్రమమని బీఆర్ఎస్ మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, టిఆర్ఎస్ యూత్ విభాగం జిల్లా అధ్యక్షులు యాళ్ల మురళీధర్‌రెడ్డిలు మండిపడ్డారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేటీఆర్‌పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్షలో భాగమేనని విమర్శించారు. ఈరకమైన కాంగ్రెస్ దుశ్చర్యలు బీఆర్ఎస్ నేతల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయలేవని పేర్కొన్నారు. కేటీఆర్ అంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వణుకు పుడుతోందని, ప్రజాసమస్యలపై ఆయన సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేధిస్తోందని ధ్వజమెత్తారు. కేటీఆర్ పై తప్పుడు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ ను దెబ్బతీయలేరని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు, ఆగడాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పోరాడుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మారినేని రఘు, గోపి, అశోక్, వెంకన్న శంకర్‌లింగం, ఆవుల వెంకన్న పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం..

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్‌ని అవమాన పరుస్తూ భారత పార్లమెంట్ లోపల హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దంతాలపల్లిలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య మాట్లాడారు. భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మన ధర్మాన్ని తీసుకొచ్చేటువంటి కుట్రలో భాగమే అమిత్ షా వ్యాఖ్యలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు గుణిగంటి మోహన్, సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, వీరభద్రం, సోమలింగం, రామేశ్వరం, వెంకట్రామ, నరసయ్య గౌని మధు, బోల్ల యాకస్, మేకల వీరభద్రం, దుబాకుల లక్ష్మయ్య, పారపాటి వెంకన్నలు పాల్గొన్నారు.

తైక్వాండోలో బంగారు పథకాలు సాధించిన ఎల్లంపేట విద్యార్థినిలు



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాబాద్‌లో సీఎం కప్ టోర్నమెంట్‌లో భాగంగా జరుగు తున్న మండల స్థాయి తైక్వాండో పోటీలలో ఎల్లంపేటలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు గుడిసె శ్రీనిత అండర్-33 కేటగిరిలో బంగారు పతకం సాధించిందని. అలాగే పున్నెపుర్తి సింధు అండర్-35 కేజీల కేటగిరిలో బంగారు పతకం సాధించిందని ఎల్లంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావు తెలిపారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులను వారు అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అయినాల నవీన్ ఉమా, మధుకర్, ప్రసాద్, వెంకటేష్, పీడీ రాంబాబులు వీరిని ఘనంగా సన్మానించారు. అలాగే జిల్లా రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో కూడా బంగారు పతకం సాధించాలని ఆకాంక్షించారు.

యువత శ్రీను ను ఆదర్శంగా తీసుకోవాలి

పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర:

యువత సుంకరి శ్రీనును ఆదర్శంగా తీసుకుని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పెద్దవంగర నివాసి, హైదరాబాద్ వెల్త్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి శ్రీను-చైతన్య దంపతుల కూతురు ఖుషి మొదటి పుట్టినరోజు ను పురస్కరించుకుని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 75 వేల విలువచేసే ఆల్ ఇన్ వన్‌లు, పరీక్ష సామాగ్రి, స్నాక్స్‌ను అందజేశారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డీఈవో ఎంపీడీవో వేణుమాధవ్‌తో కలిసి మాట్లాడారు. శ్రీను తను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా, నాణ్యమైన విద్య అందుతుందని, పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలని, ఇతరులకు తమకు తోచిన రీతిలో సేవలందించాలని సూచించారు. దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూరు విద్యాశాఖాధికారి మహంకాళి బుచ్చయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, స్థానిక నాయకులు ముద్దసాని సురేష్, గద్దల ఉప్పలయ్య, సుంకరి అంజయ్య, కుటుంబ సభ్యులు సుంకరి నర్సమ్మ, యాకయ్య, శైలజ, జయమ్మ, కృష్ణస్వామి, ప్రభాస్, నవీన్, శోభ, వెన్నెల, చిలుక సరోజ, సంపత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వితంతు వికలాంగులకు పెన్షన్లు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా వితంతు, వికలాంగులకు కొత్త వారికి పెన్షన్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగింటి మోహన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతిపత్రం ఇచ్చి వీరయ్య మాట్లాడారు. మండలంలోని వృద్ధాప్య పెన్షన్, వికలాంగులు, వితంతువుల పెన్షన్‌లు అర్హులకు తక్షణమే అందించాలని, ఇచ్చినటువంటి ఆరుగ్యారంటీల అమలు చేయని పరిస్థితి వస్తే ఈప్రభుత్వం మీద దశలవారీగా పోరాటం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం)పార్టీ నాయకులు కొమ్మినేని రామేశ్వరం, కొమ్మినేని వెంకటరమణ, శ్రీధర్, సోమలింగం, దుబ్బాకుల లక్ష్మయ్య, మేకల వీరభద్రం, కారపాటి వెంకన్న, ఎస్‌కే.బాబు, రాంబాబు కృష్ణ, మధు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పక్కాగా నిర్వహించాలి..

కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మండలంలో పర్యటన, ఆకస్మిక తనిఖీలు..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పాఠశాలలు, వసతి గృహాలు, మోడల్ స్కూల్స్, కల్వల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం, ఇందిరమ్మ ఇండ్ల సర్వే కేసముద్రం మండలం, పెనుగొండ, బోడ మచ్చతండాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ జిల్లాలో



ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పక్కగా నిర్వహించాలన్నారు. కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టిక, మందుల స్టాక్ వివరాలు, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ప్రతి రోజు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు, శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలని సూచించారు, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తున్న కిచెన్ గదిని స్వయంగా సందర్శించారు. పిల్లలకు నాణ్యమైన రుచికర భోజనం అందించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. తరగతి గదులలో పిల్లలతో మాట్లాడుతూ చదువుపై ఆసక్తితో ఉండాలని కేవలం విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చని విద్యార్థినివిద్యార్థులకు సూచించారు. పాఠశాల ఆవరణంలోని పరిసరాలను పరిశీలించారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలని విద్యా, శానిటేషన్, వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ప్రత్యేక అధికారులు సైతం క్షేత్రస్థాయిలో వసతి గృహాలు తనిఖీ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, ఎంపీడీవో క్రాంతి, ఉపాధ్యాయులు రాజు, సంబధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికై.. కొనసాగుతున్న సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే..

నవతెలంగాణ-గార్ల:

సీపీఐ(ఎం) అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో చేపట్టిన ఇంటింటి సర్వే లో ప్రజలు వెల్లడించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. మండలంలోని ముల్కనూరు పంచాయతీ గుంపెళ్లగూడెం గ్రామం, పినిరెడ్డిగూడెం, జీవంచిపల్లి, పుట్టకోటబజార్‌లో శుక్రవారం నిర్వహించిన సీపీఐ(ఎం) ఇంటింటి సర్వేలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతి, మండల నాయకులు వీపీ వెంకటేశ్వర్లు, అంబటి వీరాస్వామి, మల్లెల నాగమణి, శాఖ కార్యదర్శులు అలవాల రామకృష్ణ, వంగూరి కొండయ్య, సభ్యులు టి.శంకర్, జి.వీరభద్రం, ఎస్.నాగరాజు, ఉమావతి తదితరులు ఉన్నారు.

మరిపెడ:

మరిపెడ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వ అధికారులు పరిష్కరించాలని



సీపీఐ(ఎం) మరిపెడ మండలం కమిటీ నాయకులు కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని గిరిపురం తదితర గ్రామాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని మండల నాయకులు కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్‌లు తెలిపారు. ఈ సర్వేలో పలువురికి గ్యాస్ సబ్సిడీ అందడం లేదని, విద్యుత్ జీరో బిల్లు రాక ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో ఉపయోగం లేకుండా పోతుందని ప్రజలు సర్వే బృందం ఎదుట వాపోయారు. సైడ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు లేక దళిత వాడలో ప్రజలు



ఇబ్బందులు పడుతున్నట్లు సర్వే బందం దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈసర్వేలో సీపీఐ(ఎం) నాయకులు అల్లీ శ్రీనివాసరెడ్డి, దేవయ్య, లక్ష్మమ్మ, వెంకన్న, సుజాత, అనసూర్య, వెంకటమ్మ, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్:

మహబూబాబాద్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ సమస్యల వలయంలో కొట్టుమిటాడుతుందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య విమర్శించారు. మహబూబాబాద్ పట్టణంలోని ప్రజా సమస్యల అధ్యాయనానికి ఇంటింటికి సీపీఐ(ఎం)



కార్యక్రమం సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య మాట్లాడారు. ప్రజలకు అండ ఎర్రజెండా సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు బాధితులతో మున్సిపాలిటీ ముందు సీపీఐ(ఎం పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, టూ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు, ఎస్‌కే.మకరంజన్, మేకల వీరేష్, ఉపేందర్, బాబు, శ్రీనులతో పాటు కాలానీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక శాఖామంత్రిని వెంటనే నియమించాలి

బీసీడబ్ల్యూఎఫ్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

నవతెలంగాణ -మరిపెడ

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమైనా నేటికీ కార్మిక శాఖకు మంత్రిని నియమించకుండా కాలం గడుపుతున్నారని ప్రభుత్వం వెంటనే కార్మిక శాఖ మంత్రిని నియమించాలని అదర్స్ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ యూనియన్ (బీసీ డబ్ల్యూ ఎఫ్-సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గిరిపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించి సభ్యత్వ నమోదు చేయించారు. ఈసందర్భంగా కార్మికులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ రంగం లో పనిచేస్తున్నారని తెలిపారు. ఈకార్మికులంతా రోజువారిగా పని చేస్తేనే కుటుంబాలు గడిచే పరిస్థితి ఉందని, కార్మిక శాఖ బోర్డు ద్వారా



రావలసిన హక్కులను వారికి రానీయకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికే కార్మిక శాఖను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పాలని కుట్ర చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటికే చాలామంది కార్మికులకి రావలసిన బిల్లులు విడుదల చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక రంగంపై సవతి తల్లి ప్రేమను వీడాలని ఆయన హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా వారోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో నేటికీ కార్మిక శాఖకు మంత్రిని నియమించకపోవడం శోచనీయమన్నారు, అడ్వయిజర్ కమిటీ నియమించకుండా నిర్లక్ష్యం చేయడం సరైందికాదన్నారు. కార్మిక శాఖలో జరిగే పరిణామాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే ఆ శాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. లేనిఎడల రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులందరిని సమీకరించి రాష్ట్ర లేబర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈసర్వేలో భవన నిర్మాణ కార్మికులు ఆగ్రామ మాజీ సర్పంచ్, సెంట్రింగ్ మేస్త్రి పెద్ద బోయిన జనార్ధన్, మార్బుల్స్ యూనియన్ మండల నాయకులు పటాన్ యాకూబ్, గుడి సైదులు, ఎస్‌కే.పాషా, సయ్యద్ ఖలీల్, హుస్సేన్, ఏకాంబరం, అబ్దుల్, స్వామి, కరీం, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై అధికారుల కొరడా..?

నిర్మాణాలను తొలగించిన మున్సిపల్ అధికారులు..!

నవతెలంగాణ - మరిపెడ



మహబూబాద్ జిల్లా మరిపెడ పురపాలక సంఘం పరిధిలో అక్రమ కట్టడాలపై అధికారులు కొరడా ఝులి పించారు. శుక్రవారం ఈమేరకు మున్సి పల్ అధికారులు అనుమతి లేకుండా నిర్మించిన పనులను తొల గించారు. పట్టణంలోని సంధ్యానగర్, రామ (విలాస్ సందు), కాలనీలో ఇద్దరు వ్యక్తులు మున్సిపాలిటీ అధికారుల అనుమతులు లేకుండానే అక్రమంగా కాలువపై కట్టడం నిర్మించడంతో అధికారులు సీరియస్‌గా పరిగణించారు. ఈమేరకు మున్సిపల్ కమిషనర్ కె.నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జేసీబీతో పనులను తొలగించారు. మున్సిపాలిటీ అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి అక్రమ కట్టడాలు నిర్మించినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అంతేగాక మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వాళ్ళు వ్యాపార సముదాయాల వారు మున్సిపాలిటీకి చెల్లించవలసిన పన్నులను వెంటనే చెల్లించాలని కోరారు. ఈకార్యక్రమంలో గుగులోతు వీరన్న, పలువురు బిల్లు కలెక్టర్లు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గిరిజన దర్బార్‌కు వినతుల వెల్లువ

నవతెలంగాణ-కొత్తగూడ



మండల కేంద్రంలోని స్థానిక రైతువేదికలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన దర్బార్ కార్యక్రమం శుక్రవారం నిర్వహి ంచారు. సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలని గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి ఎంఎస్ చిత్రా మిశ్రా ఐఏఎస్ ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించారు. గంగారం, గూడూరు, గార్ల, బయ్యారం మండలాల నుండి మొత్తం (48) దరఖాస్తులను స్వీకరించారు.

హోంమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు డిమాండ్..

నవతెలంగాణ-ఇనుగుర్తి

భారతరత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర బిజెపి హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శుక్రవారం ఇనుగుర్తి సీపీఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఆవుల వెంకన్న, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావులు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో బిజెపి పార్టీ హోంశాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు కావటి నరసయ్య వేల్పుగొండ సావిత్ర



సోమారపు ఎల్లయ్య, సీపీఐ(ఎం) పార్టీ గ్రామ కమిటీ సభ్యులు ఆవుల ఉప్పలయ్య, బండి సత్యం, తోట యాకమ్మ , ఎస్‌కే.అమీర్, పేశెట్టి ఉప్పలయ్య, సుంకరి జన్నయ, మట్టి పెళ్లి హరీష్, మల్లెపాక యాకయ్య, ఆరేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

కాంగ్రెస్ నాయకులు మాధవ్‌పెద్ది రమేష్‌చందర్‌రెడ్డి



నవతెలంగాణ-గూడూరు

ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ నియోజకవర్గంలో గూడూరు మండలంలో ఏజెన్సీ ప్రజల సమస్యలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అసెంబ్లీలో ప్రస్తావించడంతో సమస్యల పరిష్కారానికి మార్గమవుతున్నాయని జిల్లా కాంగ్రెస్ నాయకులు మాధవ్‌పెద్ది రమేష్‌చందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. గూడూరు మండల కేంద్రంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు అసెంబ్లీలో ప్రత్యేకంగా ప్రస్తావించడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్‌ల సహకారంతో ఎమ్మెల్యే మురళీనాయక్ మండలంలోని వివిధ గ్రామాల సమస్యల పరిష్కారం కోసం, ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టే వెంకన్న, జిల్లా నాయకులు మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి, వాంకుడోత్ కొమ్మాలునాయక్, చంటి స్వామి, సమ్మెట శ్రీనివాస్, రాసమల్ల యాకయ్య, శ్రీను, కుమార్ లు పాల్గొన్నారు.

ఆరవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

నవతెలంగాణ-తొర్రూరు

డిసెంబర్ 28, 29,30 తేదీలలో నల్లగొండలో జరుగు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో యూటీఎఫ్ మండల ఉపాధ్యక్షుడు చైతన్య అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ ఈమహాసభలలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగ పరిస్థితులు, విద్యారంగ బలోపేతం, విద్యారంగ, ఉపాధ్యాయ రంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈమహాసభలకు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్ల భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, పాఠశాల విద్యా డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డిలు హాజరవుతారని తెలిపారు. ఈకార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



అనంతరం జిల్లా కోశాధికారి కొండ నాగ మల్లయ్య మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులు ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి మినిమం బేసిక్ పే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇ.రమేష్, యాకేందర్, రాయలు, నారాయణ, పార్వతి, రంజిత్, జనార్ధన్, మహేందర్, మౌనిక, మమత, పల్లవి, యాకూబ్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు:

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్



(టీఎస్ యూటీఎఫ్) తెలంగాణ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 28, 29, 30 తేదీలలో నల్లగొండ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ విద్యా మహాసభలును జయప్రదం చేయడానికి మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరుకావాలని కోరుతూ శుక్రవారం నెల్లికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాసభల వాల్‌పోస్టర్‌ను సంఘ జిల్లా అధ్యక్షులు మురళీకష్ణ చేతుల మీదుగా ఆవిష్కరింపజేసి ఉపాధ్యాయులు అందరిని విద్యా మహాసభలకు ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి నాయకులు రంజిత్ కుమార్, జనార్దన్ భాస్కర్, యుగంధర్, శేఖర్, మధుబాబు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ

6

జయశంకర్ భూపాలపల్లి-ములుగు

శనివారం డిసెంబర్ 21, 2024



లీకేజీలను స్పెషలాఫీసర్ పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలోని అన్ని వార్డుల్లో పైపులైన్ లీకేజీలను శుక్రవారం ఎంపీఓ ప్రసాద్ పరిశీలించారు. గ్రామంలోని సిమెంటు రోడ్డు కింద ఉన్న లీకేజీలను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శి అంజలి, జీపీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బండ మాంజలి కార్యదర్శి రాజమౌళి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వం అండగా ఉంటుంది

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్దతూండ్ల గ్రామశాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామియాదవ్ మాతృమూర్తి బతుకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆదేశాల మేరకు శుక్రవారం బాధిత కుటుంబాన్ని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ అడ్వాలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు అజ్మీరా రాజునాయక్ పరామర్శించారు. అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగిడి శ్రీనివాస్, రాజునాయక్, మండల రాహుల్,జంగిడి సమ్మయ్య, రమణరెడ్డి, కిషోర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, మహేష్, కుమార్,పాల్గొన్నారు

అవగాహన కోసం ఫ్లెక్సీల ఏర్పాటు

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనానిక, గోదావరి నదికి వచ్చే భక్తుల వాహనాలకు మాత్రమే ఎంట్రి/ పార్కింగ్ ఫీజు వసూలు చేసేందుకు టెండర్ ఏర్పాటు చేయడం జరిగింది. టెండర్ దక్కించుకున్న గుత్తేదారులకు గోదావరి, గుడికి వెళ్లే వాహనాలకు మాత్రమే ఎంట్రీ/ పార్కింగ్ ఫీజు వసూలు చేసే అధికారం కల్పించారు. మహారాష్ట్ర, కన్నెపెల్లి వైపు వెళ్లే వాహనాలకు మహదేవపూర్ వైపు వెళ్ళు వాహనాలకు ఇసుక లారీలకు ఎటువంటి ఎంట్రీఫీజు లేదు. ప్రజలు, వాహనదారుల అవగాహన కోసం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

అంబేద్కర్‌ను అవమానించడం సరికాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అంబేద్కర్, రాజ్యాంగాన్ని కేంద్ర మంత్రి అమిత్‌షా అవమానపర్చడం సరికాదని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగ్రాల రవీందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశంలో వలసవాదులకు మూలవాసుల యుద్ధం మళ్ళీ ఆరంభం కాబోతుందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అంబేద్కర్ పేరును అంతం చేయడానికి కుట్రపన్నుతున్నారని అన్నా రు. పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలని ఖండిస్తున్నామని తెలిపారు. మరోసారి ఇలాంటివి జరగకుండా ఉండాలంటే హోమ్ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

సమ్మెకు ఉపాధ్యాయ సంఘాల మద్దతు

నవతెలంగాణ -తాడ్వాయి

సమగ్ర శిక్ష ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. విరామం సమయంలో కాటాపూర్, నార్లపూర్, తాడ్వాయి, ఇందిరానగర్, మేడారం, ఎలుబాక మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు వారికి సానుభూతి తెలిపి మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి నేడు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. సమకశిక్ష పరిధిలో పనిచేసే ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టైమ్స్ కేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాటాపూర్ జడ్‌పి హెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్, ఉపాధ్యాయ బ ందం, ఇందిరానగర్ జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ ఎం బాబురావు, ఉపాధ్యాయులు, నార్లాపూర్, తాడ్వాయి, మేడారం, ఎల్బాకా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వధూవరులకు మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి ఆశీర్వచనాలు

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన బీన వేణి లక్ష్మి, కీర్తిశేషులు సమ్మయ్య గౌడ్ కూతురు దీపిక-దిలీప్ వివాహ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మాదాసి మహేందర్, భీనవేని శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి, అరెల్లి శంకర్, బండ రఘుపతి, బుర్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెతో స్తంభించిన విద్యావ్యవస్థ

కేజీబీవీలో నిలిచిన బోధన

నవతెలంగాణ-మల్హర్‌రావు

సమస్యల పరిష్కారం కోసం సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెబాట పట్టిన విషయం విధితమే. ఈనెల 10 నుంచి విధులు బహిష్కరించి రిలే దీక్షలు చేపట్టారు. నేటికీ 11 రోజులు అవుతున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అయితే వీరి సమ్మె ప్రభావం విద్యావ్యవస్థపై తీవ్రంగా పడింది. విద్యాశాఖలో అనేక రకాల సేవలు పూర్తిగా స్తంభించాయి. కేజీబీవీలు, భవిత కేంద్రాల్లో బోధన కుంటుపడింది.

మల్హర్‌రావు మండలంలోని కేజీబీవీ పాటశాలలో 13మంది ఉపాద్యాయురాళ్ల విధులు నిర్వర్తిస్తున్నారు. వీరు అత్యధికంగా విద్యాశాఖలోనే ఉన్నారు. పాఠశాలలను



సందర్శించి ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరుతో పాటు మధ్యాహ్న భోజన వివరాలను పరిశీలిస్తారు. ఇదే కాకుండా బడిబయట పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించడం, పాఠశాలల నుంచి విద్యార్థుల వివరాలు సేకరించి యూ డైస్లో నమోదు చేస్తారు. ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయులు సెలవుపై వెళ్లినప్పుడు ఆ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెప్పడం వంటివి చేస్తుంటారు. వీరంతా సమ్మెలో ఉండడంతో ఎక్కడిపనులు అక్కడే నిలిచిపోయాయి. కానీ ఈ బిల్లుల వ్యవహారం అంతా కంప్యూటర్ ఆపరేటర్లు(సమగ్ర శిక్ష) చూస్తుండడంతో కార్మికులకు బిల్లులు అందకుండా పోయాయి. పాఠశాలలో అనాథ, పేద, మధ్య తరగతి బాలికలు చదువుకుంటున్నారు.కాగా ఈ పాఠశాలల్లో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అంతా సమగ్ర శిక్ష ఉద్యోగులే. వీరు పది రోజులుగా సమ్మెలో పాల్గొంటున్నారు. దీంతో బాలికలు చదువుకు దూరమవుతున్నారు. ఇప్పటికే ఇంటర్మీడియెట్ పరీక్షల షెడ్యూల్ వచ్చింది. మార్చిలో 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభం అయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకొని విద్యా వ్యవస్థను మెరుగుపర్చాలని పలువురు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు మహాదేవపూర్ విద్యార్థులు

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాస్థాయి సీఎం కప్ టోర్నమెంటు బేస్బాల్ పోటీలో మహాదేవపూర్ జెడ్పిహెచ్‌ఎస్ గర్ల్స్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. విద్యార్థులు మట్టి పావని(9వ తరగతి) భామండ్ల అంజలి(9వ తరగతి), సోదరి రజాకర్(10వ తరగతి), గన్ను వాసు(10వ తరగతి) బేస్ బాల్ విభాగంలో ఎంపిక కావడం జరిగింది. ఈనెల 18,19,20,21తేదీలలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే క్రీడలలో పాల్గొననున్నారని ఫిజికల్ డైరెక్టర్ గురుసింగా పూర్ణిమ శుక్రవారం తెలిపారు. అనంతరం సదరు విద్యార్థులను ఎంపీ



డీవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ ప్రకాష్ బాబు, ప్రధానోపాధ్యాయురాలు పి సరిత అభినందించారు. మహాదేవపూర్, పాఠశాలకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత, మండల శాఖ అధ్యక్షులు ఎల్కాటి శరత్, ఉపాధ్యాయులు, పాఠశాల బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మహాదేవపూర్‌లో ఐటీడీవో కార్యాలయం ఏర్పాటు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్‌కు ఐటీడీవో కార్యాలయంను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. గతంలో స్థానిక మాడా కార్యాలయంలో కార్యకలాపాలు కొనసాగించగా దానిని ములుగు జిల్లా ఏటూర్‌నాగారం ఐటీడీఏకు తరలించారు. అప్పటి నుంచి మాడా కార్యాలయ భవనం ఖాళీగా ఉండగా కింది భవనంలో తహసీల్దార్ కార్యాలయం కొనసాగుతోంది. పాత మాడా కార్యాలయంలోని పై అంతస్తులోనే ఐటీడీఓ కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఐటీడీఓ కార్యాలయం మేనేజర్ భూపాలపల్లి జీసీసీ కార్యాలయం, అభివృద్ధి పనులను సమీక్షించడానికి డీఈ, ఏఈటిడబ్ల్యూఓ ఇంజినీరింగ్ విభాగం తదితరవి అందుబాటులోకి తెచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు శుక్రవారం విలేకర్లతో



మాట్లాడారు. మండల పరిసర ప్రాంతాల గిరిజన ప్రజల సౌకర్యార్థం మహదేవ్‌పూర్ ప్రాంతంలో కార్యాలయాల ఏర్పాటుకు చొరవ చూపినందుకు మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మహదేవ్‌పూర్ ప్రాంతం చుట్టుపక్కల గిరిజన పౌరులు అదే కార్యాలయంలో ఫిర్యాదులు సమర్పించేలా చూడడానికి రాబోయే వారంలో గిరిజన దర్బార్ కూడా ఏర్పాటు చేయనున్నారని చెప్పారు.

బ్రాహ్మణపల్లి సబ్ సెంటర్‌ను డీఎంహెచ్‌ఓ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని బ్రాహ్మణపల్లి సబ్ సెంటర్‌ను డీఎంహెచ్‌ఓ మధుసూదన్ శుక్రవారం సందర్శించారు. ఎన్ క్వాస్ గుర్తింపు కొ రకు ఏర్పాట్లు చేస్తున్న పనులను, జరుగుతున్న తీ రును పరిశీలించారు. అనంతరం డాక్టర్లు, వైద్య సిబ్బందికి తగు సూచనలు



చేశారు. ఈ కార్యక్రమం లో డీపీఓ చిరంజీవి, డీడీఎం మధు, డాక్టర్ సుస్మి త, డాక్టర్ సందీప్, పిహెచ్‌ఎన్ నీరజ, హెల్త్ అసి స్టెంట్ రాజరమణయ్య, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతూకు ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం అర్ధరాత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శుక్రవారం ప్రవీణ్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లు, గురుకులాలలో ఫుడ్ పాయిజన్ అయ్యి చనిపోతున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించు కోవడం లేదని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దు కొరకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని అన్నారు. పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నేరెళ్ల జోసెఫ్, పోతుల పవన్, మెట్టు అనిల్ కిరణ్, పంగ మహేందర్, లక్ష్మణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్‌పీ నాయకుల దీక్ష భగ్నం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను మూడవరోజు శుక్రవారం పోలీసులు భగ్నం చేశారు. ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు విద్య, వైద్యం, వ్యవసాయ సాగుభూమి, నివాస గృహం, గౌరవంతో కూడిన ఉపాధి ఉద్యోగాల కల్పన కొరకు ఆమరణ నిరాహార దీక్ష జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు శీలాపాక నాగరాజ్, ఘనపూర్ మండల కన్వీనర్ కుర్రీ స్వామినాథన్, కాటారం మండల అధ్యక్షుడు కొరాల్ల శ్యామ్, భూపాలపల్లి మండల కన్వీనర్ గుండ్ల ఓంకార్, పంగ మహేష్, మంతెన రవీందర్, నందు, సందీప్, రఘుపతి, దూడపాక చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంబారట్టు ఊరేగింపు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శుక్రవారం అయ్యప్ప మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ అయ్యప్ప పంబారట్టు ఊరేగింపు ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం గోదావరి నదిలో స్వామి వారికి పూరోహితులు గొడవర్తి నాగేశ్వరశర్మ అభిషేకం చే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు లింగపల్లి మా ధవరావు, మేడిపల్లి వెంకట స్వామి, పుట్ట స్వామి, అయ్యప్ప స్వా ములు, శ్రీ అమరేశ్వరా అయ్యప్ప దేవాలయ ట్రస్ట్ చైర్మెన్ పుట్ట సూర్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షాను క్యాబినెట్ నుండి తొలగించాలి

సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్



నవతెలంగాణ -తాడ్వాయి

అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం అని అంబేద్కర్‌ని అవమాన పర్చిన అమిత్ షాని కాబినెట్ నుండి వెంటనే తొలగించాలని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. గుజరాత్ నుండి బహిష్కరణ కాబడిన చదువు సంధ్య లేని ఒక క్రిమినల్ నేపథ్యం ఉన్న వ్యక్తి ప్రపంచ మేధావి అంబేద్కర్‌ని అవమానించడం బాధాకరం అని అన్నారు. వెంటనే ప్రధాని మోడీ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కనీస అవగాహన కలిగి ఉండాలి : యమున



నవతెలంగాణ-మంగపేట

సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు కనీస అవగాహన కలిగి ఉండాలని చుం చుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమున అన్నారు. శుక్రవారం చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బాలికల ఆశ్రమ పాఠ శాలలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 97మంది విద్యార్థినీలకు వైద్య పరీ క్షలు నిర్వహించారు. అనంతరం యమున మాట్లాడారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఆహారం తినే ముందు, తిన్న తర్వాత చేతులను పరిశు భ్రంగా కడుకోవాలని వివరించారు. చలికాలంలో ఎక్కువగా జలుబు, దగ్గు వంటివి వస్తుంటాయని, వాటి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే హాస్పిటల్‌కి వెంటనే తీ సుకురావాలని వార్డెన్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ శైలజ హెచ్ వి పద్మ, నాగమణి, రమాదేవి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులో శిక్షణ

జిల్లాలో ఈ నెలాఖరున స్కిల్ సెంటర్ ప్రారంభం : జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్



నవతెలంగాణ - ములుగు

జిల్లా లోని యువత ఉద్యోగాలు సాధించడానికి కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవడానికి తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ సంస్థ(టాస్క్) ద్వారా ఈ నెలాఖరున శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను ప్రభుత్వం, అకాడెమియాల మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ అన్నారు. మంత్రి దనసరి సీతక్క ప్రత్యేక చొరవతో యువత ఉద్యోగాల సాధించడానికి కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవడానికి అవసరమైన స్కిల్ సెంటర్ ను డిసెంబర్‌లో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు దిగ్గజ సంస్థలో ఉద్యోగవకాశాలు కల్పించడానికి అవసరమైన నైపుణ్యాలు టాస్క్ శిక్షణా కేంద్రల ద్వారా శిక్షణ ఇవవనున్నట్లు చెప్పారు. డిగ్రీ, పీజీ, డిప్లొమా, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ వంటి కోర్సులు చదివి 18 నుంచి 35 ఏళ్ల లోపున్న అభ్యర్థులు, ఆసక్తి కలిగిన వారు విద్యార్హత ధ్రువపత్రాలతో ఈ నెల 23న సాయంత్రం 5 గంటల వరకు ములుగు జిల్లాలోని జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 8886220324 9440348961లో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.



విద్యార్థుల అభ్యున్నతికి సహకరించాలి : ఎంఈఓ మేనక

నవతెలంగాణ-మంగపేట

ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పేద విద్యార్థుల చదువుకు, అభ్యున్నతికి దాతలు సహకరించాలని ఎంఈఓ పొదెం మేనక కోరారు. శుక్రవారం మండలంలోని రేగులగూడెం ప్రాథమిక పాఠశాలలను సందర్శించి దాతలు ఇచ్చిన ఆటబొమ్మలను పాఠశాలలోని 35 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజన గ్రామం రేగుల గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నిరుపేదలని అన్నారు. వారి పరిస్థితి తెలుసుకున్న హనుమకొండ జిల్లాకు చెందిన శుభం ఈవెంట్ ఆర్గనైజర్ మంతెన మనోజ్ రెడ్డి అతని కూతురు పుట్టిన రోజు సందర్భంగా రూ.5000 విలువైన ఆటవస్తువులు, టిఎల్ఎం చార్ట్స్ అందించారు. వాటిని ఆచంట వెంకట శ్రీనివాస్ రావు రమేష్ తండ్రి ఆచంట కృష్ణారావు జ్ఞాపకార్థం రూ. 5000 విలువైన స్కూల్ బ్యాగ్స్, నోట్ పుస్తకాలు,పెన్నులు,పెన్సిల్స్ విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్, రాజు, మంగపేట జెడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, క్రాంతి, ప్రవీణ, మాతంగి మధు, సతీష్, శ్రీధర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కేటీఆర్‌పై అక్రమ కేసు ప్రభుత్వ పిరికిపంద చర్య

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, గ్రంథాలయ మాజీ చైర్మెన్ గోవింద్‌నాయక్

నవతెలంగాణ - ములుగు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కార్ ఈ రేసింగ్‌లో అక్రమ కేసు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలేపు శ్రీనువాస్, గ్రంథాలయ మాజీ చైర్మెన్ గోవింద్‌నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన బూటకపు హామీలపై ప్రశ్నించినందుకే అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. కారు రేసింగ్ హైదరాబాద్ ప్రఖ్యాతిని పెంచాలని ఉద్దేశంతో అప్పటి మాజీ మున్సిపాలిటి, ఐటీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీసుకువచ్చినట్టు చెప్పారు. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చేస్తూ ఈ ఫార్ములా కేసులో అక్రమంగా కేటీఆర్‌ను ఇరికించే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూక్య జంపన్న, టీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రాస మల్ల సురేందర్, మోరే రాజన్న, గడ్డమీది భాస్కర్, సానికొమ్ము అదిరెడ్డి, రాందాస్, గొర్రె సమ్మయ్య, గరిగే రఘు, అన్న తిరుపతి, దేవేందర్ రావు మాసిపెద్ది, చోటే మియా, మోర్రి రాజు, చింతం రాజు, నగేష్, మహేందర్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ, ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ సెంటర్‌ను డీఎంహెచ్ఓ తనిఖీ



నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జంగాలపల్లిలోని ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ సెంటర్‌ను డీఎంహెచ్ఓ గోపాలరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సేవల కొరకు వచ్చిన రోగులతో మా ట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. రాయినిగూడెం ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వ ఉన్న గదిని పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకుని మందుల నిల్వల రిజిస్టర్ పరిశీలించారు. అందుబాటులోని మందులను ముందస్తుగానే ఇండెంట్ పెట్టుకుని సమకూర్చుకోవాలని సిబ్బందికి సూచించారు. రోగులకు పరీక్షలు చేసే గదిని పరిశీలించి, పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగుల ఇన్ పేషెంట్ వార్డును కూడా పరిశీలించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డాక్టర్లకు, సూపర్వైజర్, ల్యాబ్ టెక్నీషియన్స్ , స్టాఫ్ నర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఇతర సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమయపాలన పాటించకుండా మెరుగైన వైద్య సేవలు అందించని సిబ్బందిపై, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను 100 శాతం లక్ష్యాలను సాధించని, నిర్లక్ష్య ధోరణి ఉన్న సిబ్బందిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జంగాలపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ నవ్యరాణి ,డాక్టర్ నాగ అన్వేష్, డాక్టర్ శ్రవణ్, సీనియర్ అసిస్టెంట్ అన్నపూర్ణ, సూపర్వైజర్ నిర్మల మేరీ, స్టాఫ్ నర్స్ సత్యకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ సుజాత, ఆరోగ్య కార్యకర్త శ్రీలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-వాజేడు

తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం మండల అధ్యక్షులు సోడే సారబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం వాజేడు మండలం గణపురం గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎట్టి రాజబాబుతో కలిసి ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో జరగబోయే తుడుం దెబ్బ తొమ్మిదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలనీ కోరారు. 1/70 చట్టానికి విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాలను అరికట్టాలని, బహుళంతస్తుల నిర్మాణాలను నిర్మించిన వారిపై ఎల్‌టిఆర్ కేసులు నమోదు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పెసా గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని, పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింత సోమరాజు, పాయం కిరణ్, సంతోష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కాకతీ కదన భేరి సభను జయప్రదం చేయాలి

సీపీఎస్ రద్దు కోసం పోరుకు ఉద్యోగులు సిద్ధం కావాలి

సీపీఎస్ ఉద్యోగ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్



నవతెలంగాణ - ములుగు

కొత్త పెన్షన్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరుతూ ఈనెల 22 ఆదివారం వరంగల్‌లోని ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్‌లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే కాకతీ కదన భేరి సభను జయప్రదం చేయాలని సిపిఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్ కోరారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో కాకతీ కదన భేరి పోస్టర్లు ఆవిష్కరించి రవికాంత్ మాట్లాడారు. సీపీఎస్ వల్ల హైకోర్టు న్యాయమూర్తులకు రూ.10,000 నుండి రూ.15వేల వరకు పెన్షన్ వస్తే రిటైర్మెంట్ అయిన న్యాయమూర్తులు ఎలా బతకాలని సుప్రీంకోర్టు పేర్కొన్నదని, చిన్న స్థాయి సీపీఎస్ ఉద్యోగి పరిస్థితి రాబోయే రోజులలో ఇంకెలా ఉంటుందో ఆలోచించుకోవాలని అన్నారు. ఇప్పటికే రిటైర్మెంట్ అయిన సిపిఎస్ ఉద్యోగికి రూ.1000, 2000 రూపాయల పెన్షన్ వస్తుందన్నారు. కాకతీ కదన భేరి సభని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క సిపిఎస్ ఉద్యోగి కదలి రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన ములుగు జిల్లా జేఏసీ కన్వీనర్ మడుగురి నాగేశ్వరరావు, టీఈఏ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, టీఈ ఏ నాయకులు మొగిలి వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మహి పవన్, మీడియా ఇన్‌చార్జి సమ్మయ్య, ఈసీ మెంబర్ నరసింహస్వామి, తిరుపతి వీఆర్వోల సంఘం నాయకులు వీరస్వామి, సూరయ్య, నరహరి, సిపిఎస్ ఉద్యోగులు శశికాంత్, సరిత, కిరణ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా ఫారెస్ట్ అధికారి కార్యాలయం, జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కార్యాలయం, జిల్లా ఎస్సీ సంక్షేమ భవనం ఇంజనీరింగ్ కార్యాలయం, మిషన్ భగీరథ కార్యాలయం, ఇరిగేషన్ కార్యాలయం, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ కార్యాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.



పారదర్శకత పాటించేలా చొరవ చూపాలి

బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కె మహేష్

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లబ్దిదారుల విషయంలో పారదర్శకత పాటించే విధంగా అధికారులకు సూచనలు చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కోకిల మహేష్ కోరారు. శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీని కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో చాలామంది పేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం గత సంవత్సర కాలం నుండి ఎదురుచూస్తున్నారని అన్నారు. వర్షాల వల్ల నీట మునిగిన ప్రాంతాల్లో ఇండ్లను కోల్పోయిన వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. అలాగే ఉద్యమకారులకు, కళాకారులకు వివిధ వర్గాలలో ఉన్న అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించేలా చూడాలని కోరారు. లేదంటే ప్రజాక్షేత్రంలో పేదలతో కలిసి ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ములుగు నియోజకవర్గ యువజన విభాగం నాయకులు అన్న తిరుపతి, గన్నెర్ల సందీప్ పాల్గొన్నారు.



సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్

నవతెలంగాణ - ములుగు

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధికరించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ తెలిపారు. వెంకటాపూర్ మండలం లోని జెడ్‌పిహెచ్ఎస్ నర్సాపూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో శుక్రవారం సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏళ్ళ మధుసూదన్ మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర శిక్ష (ఎస్ఎస్ఏ)లో పనిచేస్తున్న బోధన,బోధనేతర ఉద్యోగ, ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, టైం స్కేల్ ఇవ్వాలని కోరారు. న్యాయమైన వారి డిమాండ్ల సాధన కోసం తమ సంపూర్ణ మద్దతు వారికి ఉంటుందన్నారు. రెండు వారాలుగా సమ్మెలో ఉన్న 400కు పైగా కెజిబీవీ, ఎస్ఓలు, సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, స్కావెంజర్స్, వాచ్‌మెన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ మొదలైన ఒప్పంద ఉద్యోగస్తులను క్రమబద్ధీకరించాలన్నారు. వారికి మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని, సమాన పనికి తగిన సమాన వేతనం అమలు చేయాలని, మహిళా ఉద్యోగస్తులకు ప్రసూతి సెలవులు 180 రోజులు ఇవ్వాలని అన్నారు. అసెంబ్లీ సమావే శాలలోగా వారి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఠాకూర్ మంజుల, కవిత, విమల,వంక సాంబయ్య, మెరుగు యాకయ్య, ఉమ తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలకు కేంద్రమంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం



నవతెలంగాణ-పలిమెల

మొన్న జరిగిన పార్లమెంట్ సెషన్‌లో భారత రాజ్యాంగం రాసిన బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్‌షా యావత్ భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సోదల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. పలిమెల మండల కేంద్రంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు దిక్సూచిగా రాజ్యాంగ రూపొందించిన అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు తగవన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అమిత్ షా ప్రజాస్వామ్య దేశంగా రాజ్యాంగ పీఠికను అందించిన అంబేద్కర్‌ను అవమానించడం అంటే యావత్ దేశ ప్రజలను అవమానించి నట్టేనని అన్నారు. వెంటనే ప్రధాని మోడీ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం స్పందించి కేంద్ర హెూం శాఖ మంత్రి అమిషాను వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అమిత్ షా వ్యాఖ్యలను ఖండించాలని అన్నారు. భారత రాజ్యాంగాన్ని, దేశ ప్రజలను మనువాదుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు తోచిలం శ్రీను, మండల కార్యదర్శి పెద్దిశేఖర్, కొవ్వూరి నలిన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై కేసు నమోదును ఖండిస్తున్నాం

బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్‌బడే నాగజ్యోతి



నవతెలంగాణ - ములుగు

ఫార్ములా -ఈ కార్ రేసింగ్‌లో అవకతవకలకు పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వం పెట్టిన కేసు అక్రమమని, దీనిని తాము ఖండిస్తున్నామని ములుగు మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మా ట్లాడారు. కేటీఆర్ పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్షలో భాగమేనని విమ ర్శించారు. ఈ రకమైన కాంగ్రెస్ దుశ్చర్యలు బీఆర్ఎస్ పార్టీ నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవని అన్నారు. కేటీఆర్ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వణుకు పుడు తోందని, ప్రజాసమస్యలపై ఆయన సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేదించాలని కుట్ర పన్నుతున్నదని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం దబాయింపు ధోరణితో విచా రణల పేరిట అక్రమ కేసులు పెడుతుందని ఆరోపించారు. ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌పై అసెంబ్లీలో చర్చ పెడితే సమాధానం చెప్పేందుకు రెడీగా ఉన్నట్లు కేటీఆర్ స్పష్టం చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం పిరికిపంద చర్య అని విమర్శించారు. ప్రజాస్వామ్యవాదులంతా కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు.

సెల్ టవర్స్ వేశారు.. సిగ్నల్ ఇచ్చుడు మర్చారు !

సిగ్నల్ లేక లింగాల, బంధాల ఆదివాసీ గిరిజనుల ఇక్కట్లు



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయతీ లోని కొడిశల, ఒడ్డుగూడం, లింగాల.. బంధాల గ్రామపంచాయతీ పరిధిలోని బొల్లెపల్లి గ్రామా లలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్స్ ఉండి, సిగ్నల్స్ లేక ఆది వాసి గిరిజనులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒడ్డు గూడెం, కొడిశెల, లింగాల, బొల్లెపల్లి ఆదివాసి గిరిజన గ్రా మాల్లో సెల్ టవర్లు వేసి సుమారుగా సంవత్సరం దాటినా ఇప్పటికీ సంబంధిత అధికారులు సిగ్నల్ ఇవ్వకుండా నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నారని ఆదివాసీ గిరిజనులు మండిపడుతున్నారు. బంధాల గ్రామపంచాయతీలో ఎయిర్టెల్ టవర్ నిర్మించి సిగ్నల్ వదిలారు. బంధాల గ్రామంలోని ఆదివాసీలు సంవత్సర కాలం నుంచి సిగ్నల్ లో ఆన్లైన్ వ్యాపార వర్తక సంబంధాలు, మానవ సంబంధాలు నిర్వహిస్తున్నారు. లింగాల గ్రామపంచాయతీ పరిధిలో ఒడ్డు గూడెం, కొడిశల, లింగాల, బొల్లిపెల్లి గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ టవర్లు నిర్మించారు. కానీ సుమారు సంవత్సరం దాటినా సిగ్నల్స్ ఇవ్వలేదు. అలాగే ఒడ్డుగూడెం, కొడిశల, లింగాల, బొల్లిపెల్లి గ్రామాలలో సంవత్సరం దాటిన సిగ్నల్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వ పథకాలకు ఆన్లైన్ అనుసంధానం కావడంతో గ్రామస్తులం దరూ సిగ్నల్ వచ్చే చోట ప్రభుత్వ పథకాలకు ఆన్లైన్ చేసుకుంటూ రోజంతా ఇబ్బందులు పడుతున్నారు. బంధువు లకు మిత్రులకు సమాచారం ఇవ్వాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారు.

కనీసం అనా రోగ్యం బారిన పడితే 108కు ఫోన్ చేయడానికి వాటర్ ట్యాంకు, గుట్ట, లేదంటే చెట్టు ఎక్కి ఫోన్ చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో అక్కడి ఆదివాసి గిరిజనులు సెల్ ఫోన్లు సిగ్నల్ లేక పడుతున్న దుస్థితి ఎంతో అర్థమవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండల కేంద్రానికి మారుమూల ప్రాంతమైన, ఆదివాసి గిరిజనులు నివసి స్తున్న ఆదివాసి గ్రామాలైన ఒడ్డుగూడెం, కొడిశల, లిం గాల, బొల్లెపెల్లి, తదితర గ్రామాలలో సిగ్నల్స్ ఇవ్వాలని ఆదివాసీ గిరిజనులు కోరుతున్నారు.

మద్యం తాగి వాహనం నడిపినందుకు నాలుగు రోజులు జైలు శిక్ష

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం ఎలికేశ్వరం గ్రామానికి చెందిన రాళ్లబండి దేవేందర్ 15.12.2024న మద్యం తాగి వాహనం నడుపుతుండగా మహదేవపూర్ పోలీసులకు డ్రంక్‌డ్రైవ్ తనిఖీలో పట్టుబడ్డాడు. కాగా శుక్రవారం రాళ్ల బండి దేవందర్‌ని కోర్టు కానిస్టేబుల్ దేవేందర్ భూపాలపల్లి కోర్టు జడ్జి ఎం.రామచంద్రావు ముందు ప్రవేశపెట్టాడు. జడ్జి అతనికి నాలుగు రోజుల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించినట్టు ఎస్సై కే పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తాగి వాహనాలు నడపవద్దని, తాగి నడిపితే జైలు శిక్ష తప్పదని అన్నారు. రాబోవు నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ఉధృతం చేస్తామని ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.



మహిళ దారుణ హత్య

నవతెలంగాణ- మల్హర్‌రావు/కాటారం

కాటారం మండలంలోని అంకుశాపూర్ శివారులో ఓమహిళ దారుణ హత్యకు గురైంది. వివాహేతర సంబంధం కారణంగానే హత్య జరిగినట్లు తెలిసింది. స్థానికుల కథనం ప్రకారం.. భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన కాలువ శైలజ (38)కు అంకుశాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో గత ఐదేండ్లుగా వివాహేతర సంబంధం నడుస్తోంది. గత కొన్ని రోజులుగా వారి మధ్య గొడవలు జరుగుతునట్లుగా సమాచారం. ఈ క్రమంలోనే సదరు వ్యక్తి మూడు రోజుల క్రితం శైలజను అడవిలోకి తీసుకెళ్లి హత్య చేశాడు. ఈమేరకు శుక్రవారం పోలీసుల ఎదుట లొంగిపోయాడని తెలిసింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపడుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తనిఖీ చేసి... ఫర్టిలైజర్ షాపు సీజ్

వ్యవసాయ శాఖ అధికారులు



నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని అగ్రోస్ కి ఫెర్టిలైజర్ షాపును శుక్రవారం సీజ్ చేసినట్టు మహదేవపూర్ సహాయ సంచాలకులు శ్రీపాల్, మండల వ్యవసాయ అధికారిని సుప్ర జ్యోతి తెలిపారు. నకిలీ మందులు అమ్ముతున్నారని సమాచారం రావ డంతో శుక్రవారం ఫెర్టిలైజర్ షాపును తనిఖీ చేయడం జరిగిందని, నకిలీ మందులు మొత్తం 13 లక్షల రూపాయల విలువైన మందులను సీజ్ చేసి షాపును సీజ్ చేయడం జరిగిందని సుప్రజ్యోతి తెలిపారు. ఇలాం టి నకిలీ మందులు ఏ షాపులైనా అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలి పారు. వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారి ధర్మేంద్ర ఉన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

అనారోగ్య సమస్యతో మానసికంగా కుంగిపోయి ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గుండ్లకర్తి గ్రామంలో గురువారం జరిగింది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం గుండ్లకర్తి గ్రామానికి చెందిన లిగబత్తుల సదానందం(48) కొంతకాలంగా క్యాన్సర్ వ్యాదితో బాధపడుతున్నాడు. ఆరు నెలలుగా వరంగల్ లోని ప్రతిమ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూన్నాడు. ఇంట్లో ఆర్థిక పరిస్థితి బాగా లేక వ్యాధి నయం కాకపోవడంతో కుటుంబ సభ్యులకు చెప్పుకుంటూ బాధపడేవాడు. గురువారం రాత్రి ఇంట్లో వారు నిద్రిస్తున్న సమయంలో మూత్ర విసర్జన కోసం బయటకు వెళ్లి ఇంటి బయట ఉన్న జామ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేసారు. మృతుని భార్య కమల పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా రామడుగు మహేందర్ ఎన్నిక

నవతెలంగాణ-మరిపెడ



డోర్నకల్ నియోజకవర్గ అన్ని మండలాల దైవ సేవకులు డోర్నకల్ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా పాస్టర్ రామమడుగు మహేందర్ ను తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్రిస్మస్ సెలబ్రేషన్ కమిటీ క్రైస్తవ పెద్దలు పాస్టర్ భాస్కర్ అధ్యక్షతన కమిటీని ఎన్నుకున్నారు. శుక్రవారం వారితో పాటు వైస్ ప్రెసిడెంట్ జె.అబ్రహం, సెక్రటరీ జె.డేవిడ్, ట్రెజరర్ సిహెచ్ రామాచారి, నూతనంగా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ- కురవి/సీరోల్

భారత పార్లమెంటులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి ఎమ్మెల్సీనగర్ కాలనీ అంబేద్కరిస్టులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖామంత్రి అమిత్ షా కొనసాగే అర్హత లేదన్నారు. ఈధర్నాలో అట్టూరి ఇస్తారి, తగరం ఉప్పలయ్య, చిన్న వెంకయ్య, సాలయ్య, చిన్న వీరయ్య, తిరుపతయ్య, గురువయ్య, భిక్షం, కృష్ణ, ఉపేందర్, నాగన్న, సంపత్, లక్ష్మణ్, కిరణ్, ఆలేటి సాగర్, రవి, అట్టూరు ఉప్పలయ్య, దుర్గయ్య, రమేష్, సంగయ్య, నాగరాజు, మధు, పత్యపు ప్రదీప్, మట్టి వీరేష్, నందిపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువుల పట్ల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలి

సీతారాంపురం హెచ్ఎం రామచంద్రు



నవతెలంగాణ- మరిపెడ

జడ్పీహెచ్ఎస్ సీతారాంపురం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లల విద్య పట్ల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని, వారి పిల్లలను క్రమంగా పాఠశాలకు పంపించేలా తల్లిదండ్రుల సహకారాన్ని కోరుతూ జడ్పీహెచ్ఎస్ సీతారాంపురం ఉపాధ్యాయ బృందం వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం ఈపాఠశాలలో చదువుతున విద్యార్థుల గ్రామాలకు వెళ్లి ,వారి తల్లిదండ్రులను కలిసి వారి విద్యాభివృద్ధి కొరకు తల్లిదండ్రులు పూర్తి సహకారాన్ని అందించి చదువుకునే అవకాశం కల్పించవలసిందిగా, మరి ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్ష కు హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులను కలవడం జరిగింది. పాఠశాల అనంతరం సాయంత్రం 6 గంటల నుండి సుమారు 8 గంటల దాకా ఆయా గ్రామాలు తిరిగి వారి గృహాలను దర్శించడం జరుగుతుందన్నారు. రేఖ్యాయతండా, తాళ్లఊకల్, బోడతండా, ఇంద్రానగర్ కాలనీలను దర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన, మధ్యాహ్నం పౌష్టికాహారము, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, రెండు జతల ఏకరూప దుస్తులు అంతేకాకుండా విద్యతోపాటు సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- మరిపెడ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్టా ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఒలంపియాడ్ ఎలక్యూషన్ పోటీలు పాఠశాల స్థాయిలో నిర్వహించనున్న సందర్భంగా మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ.రవీందర్ రెడ్డి "ఇంగ్లీష్ ఒలంపియాడ్ ఎలక్యూషన్" పోస్టర్ ను ఆవిష్కరించారు. శుక్రవారం ఆంగ్లంలో ప్రావీణ్యత సాధిస్తేనే కాని భవిష్యత్తు లేదని, అందువల్ల విద్యార్థినీ విద్యార్థులు ఆంగ్ల నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం ఎల్టా చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య, గెజిటెడ్ హెడ్మాస్టర్ బుదారపు శ్రీనివాస్, ఆంగ్ల ఉపాధ్యాయులు దేవుల, టెకీ పాష, అంజయ్య, శివకుమార్ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గణితం అన్ని శాస్త్రాలకు మూలం

ప్రధానోపాధ్యాయులు ఎస్.రమేష్

నవతెలంగాణ-మహబూబాబాద్

గణిత శాస్త్రం అన్ని శాస్త్రాలకు మూలమని ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ఎస్. రమేష్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో శ్రీనివాసరామానుజన్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించు కొని ముందుస్తుగా గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత మేళా, ముగ్గుల పోటీలు, క్విజ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు ఎస్.రమేష్ బాబు మాట్లాడుతూ గణితం అన్ని శాస్త్రాలకు మూలమని రామానుజన్ గణితానికి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమములో గణిత ఉపాధ్యాయులు రామసహాయం, శ్రీధర్‌రెడ్డి, కాసం శ్రీనివాస్ రావు, అల్లి సతీష్‌కుమార్ ఉపాధ్యాయులు ఎస్.విష్ణువర్ధన్, సోహెన్‌బీ, జి.ఉప్పలయ్య, తిరుపతి, శోభారాణి, సోమేశ్వర్ ఝాన్సీ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, యుంగేందర్, కవితలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మురళీనాయక్ సహకారంతోనే అభివృద్ధి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు బాలాజీ నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని నల్లగుట్ట తండాలో సీసీ రోడ్డు పనులను ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్ తో కలిసి రూ.ఐదు లక్షలతో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకార్యక్రమంలో ఆగ్రామ పార్టీ అధ్యక్షుడు సురేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజునాయక్, రమేష్ వెంకన్న, లచ్చునాయక్ సురేష్‌నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యల పట్ల నిరసన

నవతెలంగాణ-గూడూరు

కేంద్రమంత్రి అమీషా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్

అంబేద్కర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మండల కేంద్రంలో శుక్రవారం మాల మహానాడు నాయకులు చీదురు వెంకన్న, బెజ్జం రమేష్, సింగుడాల వీరాస్వామిలు డిమాండ్ చేశారు. నేషనల్ హైవే జాతీయ రహదారిపై మాలమహానాడు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సదువాల వీరస్వామి, నాగెల్లి పెద్ద వెంకన్న, ధార రఘు, నీలం సతీష్, బత్తుల యాదగిరి, దోమ ఉపేందర్, బేతం లక్ష్మీనారాయణ, తవ్వల శ్రీను, దోమ సతీష్, బందెల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా దిష్టి బొమ్మ దహనం

పోనుగోడు గ్రామంలో మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర హోం శాఖామంత్రి అమీత్ షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అమీత్‌షా దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి బెజ్జం రమేష్, మాలమహానాడు మండల నాయకులు ముత్యం లక్ష్మీనారాయణ, దామెర స్టాలిన్, కుల పెద్దల కనుకుల రాములు, ముత్యం విరస్వామి, బత్తుల వెంకన్న, ముత్యం నర్సయ్య, మాల మహానాడు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలకు గురవుతున్న తొర్రూరు పెద్ద చెరువు

నీటిపారుదల శాఖ డిఈకి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు శివార్లు ఆక్రమణకు గురవుతున్నాయని మండల సేవాలాల్ నాయకులు జాటోతు సురేష్ ఆరోపించారు. శుక్రవారం ఇరిగేషన్ డిఈ కార్యాలయంలో ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూర్ పెద్ద చెరువు శివారులో వ్యవసాయ పనులు, పక్కా ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి ఆక్రమలను తొలగించి చెరువును కాపాడాలని ఆయన కోరారు. చెరువు ఇలాగే ఆక్రమణలకు గురైతే రాబోయే రోజుల్లో ఈప్రాంత ప్రజలకు, రైతులకు తాగు, సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ఈప్రమాదాన్ని ముందస్తుగా గుర్తించి తగిన చర్యలు తీసుకొని చెరువును కాపాడాలని ఆయన కోరారు.

అండర్ బ్రిడ్జి గేట్ మూస్తే రాకపోకలకు ఇబ్బందులు

ముంచుకొస్తున్న మూడోలైన్ ముప్పు

శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి

నవతెలంగాణ-మహబూబాబాద్




మానుకోట పట్టణ ట్రాఫిక్‌కు, ప్రజల రాకపోకలకు మూడవ రైల్వే ముప్పుగా మార పోతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ఆందోళన వ్యక్తం చేశారు శుక్రవారం అండ్ రైల్వే గేట్‌ను మధ్య గేట్, అండర్ బ్రిడ్జిలని పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడారు. జిల్లాగా రూపాంతరం చెందిన మానుకోటలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. మానుకోటను రెండుగా చీలుస్తున్న రైల్వే లైన్ దాటడానికి అండర్ బ్రిడ్జి, లాస్ట్ గేట్ మాత్రమే ఉన్నాయన్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి ఊరికి దూరంగా ఉండడంతో ఉన్నా లేనట్టే అన్నారు. కొద్ది నెలల క్రింద లాస్ట్ గేటు, అండర్ బ్రిడ్జిలు మరమ్మతులు జరిగినప్పుడు కొత్తబజార్, పాతబజార్ రాకపోకలకు జనాలు పడ్డ ఇక్కట్లు మామూలుగా లేవన్నారు. మానుకోటలో ఉన్న లక్ష జనాభాతో పాటు నిత్యం వివిధ అవసరాల నిమిత్తం ఇంకో లక్షమంది జనం మానుకోటకు రావడమో.. ఈ ప్రాంతం గుండా రాకపోకలు సాగించడమో చేస్తున్నారన్నారు. రైల్వే విషయంలో ఇన్ని సమస్యలు ఉన్నా గత పాలకులు మొద్దునిద్రపోయారన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులూ, కేంద్ర ప్రభుత్వం సత్వరమే ప్రత్యామ్నాయ మార్గాలు చూడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సూర్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కో-ఆర్డినేటర్, కమ్మగాని కృష్ణమూర్తి, కొండి సాయికిరణ్ నేత, అక్తర్, రమేష్, రుద్ర, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ..

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్:



రానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని మహబూబాబాద్ డీఈవో రవీందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా హరిపిరాల ఉన్నత పాఠశాలలో మాజీ ఉపసర్పంచ్ చెంచర్ల రాజు పాఠశాల టీచర్స్ సహకారంతో పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 27 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం బి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈవో రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాల సాధనకై పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ బుచ్చయ్య, ఉపాధ్యాయులు ఎం.రవి, కె.సుధాకరాచారి, మధుకర్ రెడ్డి, రాజేశ్వర్, కుమార్, సంపత్ కుమార్, సీహెచ్.శంకర్, రవీందర్, తస్లీమ సుల్తానా, మహేందర్, డి.సంపత్, చంద్రప్రకాష్, అంజనేయులు, పీడీ రాజు, ఎఎపీఎస్ చైర్మన్ మల్లీశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు టీపీటీఎఫ్ మద్దతు

నవతెలంగాణ-పెద్దవంగర:

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ అన్నారు. గత పది రోజులుగా జిల్లా కేంద్రంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపడుతున్న నిరవధిక సమ్మెకు, టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య, జిల్లా కార్యదర్శి పెండ్లి రవీందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వొళ్ళాల శ్రీనివాస్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, సీఆర్‌పీలు సంతోష్, నిరంజన్, రమాదేవి, కరుణ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి బూత్ కమిటీలే పట్టుకొమ్మలు

బీజేపీ కోటేశ్వరరావు



నవతెలంగాణ-పెద్దవంగర:

పార్టీకి బూత్ స్థాయి కమిటీలే పట్టుకొమ్మలని బీజేపీ రిటర్నింగ్ అధికారి సుంకరనేని కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రహీమ్ ఆధ్వర్యంలో బూత్ కమిటీల ఎన్నికలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీలు బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు దేశెట్టి వెంకటనారాయణ, రాపోలు అన్వేష్, గజ్జి పవన్, బొట్టుమంచి శ్యామ్, ఎర్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాడాలి

నవతెలంగాణ-గార్ల:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు రైతులు సిద్ధం కావాలని టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి మైసా శ్రీనివాస్ అన్నారు. స్థానిక వర్తక సంఘం భవనంలో రెండు రోజుల పాటు జరగనున్న ఎబికేఎంఎస్ రాష్ట్ర శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు అనంతరం మామిడాల భిక్షపతి అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాల రద్దు కోసం దశల వారీగా రైతాంగ ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సంఘం జెండాను ఎబికేఎంఎస్ జెండాను రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు మురళీకష్ణ, దేవేందర్, గట్టి క్రిష్ణ, ఆడివయ్య, పి.వెంకన్న, శంకర్, గౌని మల్లేష్, బజారయ్య, బి.మధు తదితరులు ఉన్నారు.

పథకాలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని శ్రీరామగిరి గ్రామ షెడ్యూల్ కులాల ప్రజలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే వివిధ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సీ కార్పొరేషన్ నిర్వాహక సంచాలకులు కె.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం శ్రీరామగిరి గ్రామంలో వివిధ శాఖల అధికారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .ప్రధాన మంత్రి అనసుచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం (పీఎం అజయ్), బ్యాంక్ అనుసంధానం ద్వారా సబ్సిడీ రుణాలు, పథకాలు, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లతో సహ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేయబడిన వివిధ పథకాలపై వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ బాలరాజు, ఎంపీఓ పద్మ, ఎతఓపీ సురేష్, ఏపీఎం వరదయ్య, ఏపీవో మాధవి, స్థానిక స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి, స్థానిక ఎస్సీ నాయకులు, పాల్గొన్నారు



బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని రామచంద్రపురం ఉమ్మడి గ్రామపంచాయతీ నందు మాజీ ఎంపీటీసీ గుగులోత్ మంగీలాల్, మాజీ ఉప సర్పంచ్ తొట్టి కృష్ణ ఆధ్వర్యంలో శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ సౌజన్యంతో శుక్రవారం ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యూరు సురేష్‌లు పాల్గొని మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాలలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్, డాక్టర్ వీరన్న దంత వైద్యశాల, మెగామాటిక్స్ డయాగ్నోస్టిక్ యజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. రామచంద్రాపురం ఉమ్మడి గ్రామపంచాయతీలో 300 మంది ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారని, అదే విధంగా మిగతా నొప్పులకు, వ్యాధులకు 180 మంది చూపించి మందులు తీసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు 100 మంది పరీక్షలు చేయించి మందులు తీసుకున్నారన్నారు. ఈ వైద్య శిబిరంలో స్పెషల్ ఆఫీసర్ అఖిల, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ హర్షిత్‌నాయక్, మాలోతు శ్రీసత్య, లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ నేత్ర వైద్య సహాయకులు అంగోత్ అఖిల్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ రామస్వామి, బిగ్ టీవీ ప్రతినిధులు యశ్వంత్, వీరేందర్, నరసింహారావు, శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజర్ బాలు నాయక్, పీఆర్‌వో భూక్యా మోహన్‌నాయక్, క్యాంపు కో-ఆర్డినేటర్ వాంకుడోత్ రమేష్ పవర్, రాజశేఖర్, దంత వైద్యశాల డాక్టర్ వీరన్న, పీఆర్‌వో కందిపటి సతీష్, మెగా మ్యాట్రిక్స్ డాక్టర్ బి.చందర్, నవీన్ నాయక్, యశ్వంత్, ఎంపీటీసీ గట్ల లక్ష్మి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయమ్మ కుటుంబాలకు అండగా ఉంటా

ఆయాల పదవీ విరమణ సభలో సీడీపీవో మారిపెల్లి ఎల్లమ్మ




నవతెలంగాణ -మరిపెడ

గత 60 సంవత్సరాలుగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలలో హెల్పర్లుగా విధులు నిర్వహించిన ఆయాలకు ప్రభుత్వం తరపున అండగా ఉంటానని మరిపెడ ఐసిడిఎస్ సీడీపీవో మారిపెల్లి మాధవి అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియంలో మరిపెడ ప్రాజెక్టు పరిధిలో అంగనవాడీ హెల్పర్లుగా విధులు నిర్వహించిన 24 మంది పదవి విరమణ పొందిన. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, పూలమాల వేసి షీల్డ్‌లతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఏసీడీపీఓ రాజ్యలక్ష్మి, సూపర్‌వైజర్లు సుధా, రాజ్యలక్ష్మి, పద్మ, దైద ఉషారాణి, సాకేర, రాణి, శ్రీలత, శ్రీదేవి, కవిత, అంగన్‌వాడీ టీచర్లు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపానికి గురై రైతు పురుగుమందు డబ్బాతో నిరసన

రైతుకు న్యాయం జరిపించిన పోలీస్ సిబ్బంది

నవతెలంగాణ-ఇనుగుర్తి



పురుగుమందు డబ్బాతో రైతు ఆవేదన వ్యక్తం చేసిన ఘటన మండలంలోని వీరారెడ్డిపల్లి తండాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వీరారెడ్డిపల్లి తండాకు చెందిన రైతు ఇస్లావత్ ఈర్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వీరారెడ్డిపల్లితండా నుండి రూప్లాతండాకు వెళ్లే మార్గం మధ్యలో మోరీల మరమ్మత్తులు నిర్వహిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం వరదకు రహదారి కంగిపోవడంతో వాహనాలకు ఇబ్బందులు జరుగుతున్నాయని అటువైపు వెళుతున్న వాహనాలకు ఇబ్బంది లేకుండా తమ సొంత పొలం నుండి నేటి వరకు రాకపోకలు సాగించారని తెలిపారు. గత ప్రభుత్వంలో బీటీ రోడ్డు పనులు సాంక్షన్ కాగా ఇప్పుడు నూతన మోరీల పనులు ప్రారంభం చేశారు. ఏర్పాటు చేసే క్రమంలో గతంలో ఉన్న మాదిరిగా కాకుండా వరద ప్రవాహం మొత్తం తమ పొలం వైపు వచ్చే విధంగా మోరీలు ఏర్పాటు చేస్తున్నారని ఈవిషయంపై పలుమార్లు కాంట్రాక్టర్‌కు సమాచారం విన్నవించినా పట్టించుకోకుండా ప్రభుత్వ అధికారుల నుండి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం పరిచారు. శుక్రవారం ఉదయం పనులు ప్రారంభించగా వరద తాకిడికి పొలం మొత్తం బురదతో నిండిపోతుందని, మోరీలు పక్కకు వేయాలని ఎంత చెప్పినా విన్నపించుకోకపోవడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు డబ్బాతో వచ్చానని రైతు ఇస్లావత్ ఈర్య ఆవేదన వ్యక్తపరిచాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై మురళీధర్‌రాజ్ పోలీస్ సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించి సదరు రైతుకు న్యాయం జరిగేలా నచ్చజెప్పి వెంటనే మోరీలను జరిపించారు. గతంలో వచ్చిన వర్షాలకు కంకర మొత్తం కొట్టుకపోయిన వాటిని పట్టించుకోకుండా కాంట్రాక్టర్ రహదారి నిర్మాణ పనులు నాణ్యత లోపంగా చేపడుతున్నారని తండావాసులు, పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులు సరిగైన నాణ్యతతో నిర్మించాలని తండావాసులు ఉన్నత అధికారులను కోరుతున్నారు.

మండలంలో సమస్యలు పరిష్కరించాలి

ఐటీడీఏ పీవోకు తుడుం దెబ్బ వినతి

నవతెలంగాణ-కొత్తగూడ



గత ప్రభుత్వం ఓటు నమోదు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవడం ద్వారా మైదాన ప్రాంతం నుండి విచ్చలవిడిగా గిరిజనేతరులు ఏజెన్సీలో ఓటు హక్కు నమోదు చేసుకోవడం జరిగింది. అలా చేయడం ఏజెన్సీ చట్టలకు విరుద్ధం కావున కొత్తగూడ మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో బీఎల్‌వోస్, పేసీ కమిటీ సభ్యులు, స్థానిక గ్రామ పెద్దలతో విచారణ చెపట్టాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఏజెన్సీ చట్టాలను పరిగణలోకి తీసుకొని నిరుపేదలైన ఆదివాసీలనే ఎంపిక చేయాలని, మండలం పూర్తిగా ఏజెన్సీ మండలం కావున కొన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లు, గ్రామాల్లో సైడ్ కాలువలు నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూణెం సందీప్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య తదితరులు పాల్గొన్నారు.


పోడు భూముల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలో నెలకొని ఉన్న పోడు భూముల సమస్యలను పరిష్కరించి ఫారెస్ట్ అధికారుల నుండి సాగు రైతులకు రక్షణ కల్పించాలని కోరుతూ ఐటీడీఏ ఏటూర్ నాగారం ప్రాజెక్టు అధికారి పీవో ఆధ్వర్యంలో జరిగిన గిరిజన దర్బార్ లో సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో బూర్క వెంకటయ్య, జిల్లా నాయకులు ఇడంపాక శ్రీశైలం, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి, ఈసం సారయ్య, ఈసం జోగయ్య, నారాయణ, పీవైఎల్ మండల అధ్యక్ష కార్యదర్శులు, తాళ్లపెల్లి ప్రభాకర్, ఈసం రామస్వామి, గట్టి వెంకన్న, గట్టి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

రిలేదీక్షకు నాయకుల మద్దతు

నవతెలంగాణ-కురవి



కురవిలో శాంతియుతంగా రైతు కన్నీటి రిలే దీక్షకు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు, బీఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూతక్కి సాంబశివరావు, బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న ఎఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు పోలేపాక వెంకన్న, హెచ్ నాగరాజు, ఎమ్మార్పీఎస్ వెంపటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు జంగం రవి, ఉద్యమకారులు, గాయకులు పేర్ల గణేష్, దళిత నాయకులు కిన్నెర మల్లయ్య, మహబూబాబాద్ డీసీసీబీ డైరెక్టర్ నలమాస సుధాకర్ గౌడ్, శుక్రవారం మద్దతు తెలిపారు.

తుడుం దెబ్బ మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-బయ్యారం:

ఈనెల 22, 23 తేదీలలో ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంగా నిర్వహిస్తున్న తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ మహాసభలను విజయవంతం చేయాలని తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఎంపల్లి సతీష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈయొక్క మహాసభలను ఆదివాసి ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మహిళ, ఉద్యోగ, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎఈవో కుటుంబానికి రూ.3 లక్షల 57 వేల 200 ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్

నర్సింపేట శివారులో కారు ప్రమాదంలో అకాలంగా చనిపోయినటువంటి మహబూబాబాద్ జిల్లా, నర్సింహులపేట మండల ఔట్ సోర్సింగ్ ఎఈవో మిర్యాల విష్ణు కుటుంబానికి వ్యవసాయ శాఖ లో పనిచేస్తున్నటువంటి ఎఈవోలు, ఏవోలు ఎడీఏలు కలిసి ఆర్థికసాయంగా రూ.3,57,200 చెక్కును శుక్రవారం వారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా జిల్లాల ఎఈవోలు ఏవోలు పాల్గొన్నారు

దేశ ప్రజల సాక్షిగా అమిత్ షా క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వల్లందాసు రవి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కేంద్రమంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ని ఏక వచనంతో మాట్లాడుతూ వ్యంగ్యంగా మతం పులుముతూ అవమానించినందుకు వారు వెంటనే ఈ దేశ ప్రజలకి భేషరతుగా క్షమాపణ చెప్పి తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు లేకుంటే ఈఉద్యమం ఇంకా ఉవ్వెత్తున ముందుకు తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, ముఖ్య అతిథులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దస్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, బి ఆర్ ఎస్ పార్టీ మండల కార్యదర్శి కముటం శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం టౌన్ ప్రెసిడెంట్ జలంపల్లి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం కేసముద్రం మండల గౌరవ అధ్యక్షులు పోలెపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

డాక్టర్ బాబా సాబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని జాతీయ మాల మహానాడు నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రధాన రహదారిపై, శుక్రవారం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో, కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ, మాల మహానాడు మండల మీడియా ఇన్‌ఛార్జ్‌మండలి శ్రీకాంత్, మాల మహానాడు మండల యువ నాయకులు ఆసోద ప్రవీణ్, రావిరాల గ్రామ అధ్యక్షులు ఆరే ఐలయ్య, మండలంలోని మాలలు, దళిత సంఘాల నాయకులు, సామాజికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర పర్యటనలు జ్ఞాన సముపార్జనకు దోహదపడతాయి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, స్థానిక పోలీస్ స్టేషన్‌కు క్షేత్ర పర్యటనలో భాగంగా తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఎస్సై మురళీధర్‌రాజ్ మాట్లాడుతూ పిల్లలు పట్టుదలతో చదివి మంచి ఉద్యోగం సంపాదించాలని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచిస్తూ, పోలీసులు శాంతి భద్రతలు కాపాడతారని ,సైబర్ క్రైమ్ లాంటి విషయాల్లో కూడా ప్రజలకు సేవలు అందిస్తారని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సౌజన్య, మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధికారి హరిప్రసాద్, వివిధ స్థాయి ఉద్యోగస్తుల గురించి సవివరంగా వివరించారు. ఈపర్యటనలో పాఠశాల విద్యార్థులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్నా హరినాథ్, ఉపాధ్యాయుల గుండు సురేందర్, హేమలతలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | డిసెంబర్ 21 2024 | www.navatelangana.com

మేకల కరుణాకర్‌కు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-వరంగల్



డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ జాతీయ ఫిలోషిప్ అవార్డు గ్రహీత మేకల కరుణాకర్ కు ఆత్మీయ సన్మాన సభ శుక్రవారం ఏర్పాటు చేశారు. దేశాయి పేట లోని స్వర్ణ భారతి కార్యాలయంలో పోచమ్మమైదాన్ పేయింటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గత 30 ఏళ్లుగా భవన నిర్మాణ కార్మికులకు పేయింటింగ్ రంగంలో ఉన్నటువంటి కార్మికులకు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు, ఇన్సూరెన్స్, వైద్య వృత్తిలో ఎదురవుతున్నటువంటి వివిధ రూపాల్లో వారికి వస్తున్న సమస్యలు పరిష్క రించేందుకు మేకల కరుణాకర్ అవిరామ కృషి చేసిన కారణంగా గుర్తించిన జాతీయ బాబా సాహెబ్ బిఆర్ అంబే ద్కర్ ఉత్తమ జాతీయ పురస్కారాన్ని ఎంపిక చేసి ఇచ్చినట్లు నిర్వాహ కులు తెలిపారు. ఈసందర్భంగా పేయింటింగ్ అసోసియేషన్ బాధ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్, కడారి అనిల్, వేల్పుల దయాకర్, చేరాలు, యూసుఫ్, ఖదీర్, మహేష్ ,దాస్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-వర్ధన్నపేట

అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ వర్ధన్నపేటలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు కేంద్ర హోం శాఖామంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి, హోం శాఖామంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బెజ్జం పాపారావు, బంగారు సదానందం, రవి, బందెల ప్రవీణ్, బొగ్గుల కొమ్మాలు, స్వామి, లింగాల రంజిత్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆరూరి పరామర్శ..

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జట్టబోయిన వెంకటయ్య కుటుంబాన్ని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ శుక్రవారం పరామర్శించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన జెట్టబోయిన వెంకటయ్య ఇటీవల మృతి చెందాడు. దశ దిన కర్మ కార్యక్రమానికి ఆయన హాజరై మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తూళ్ల కుమార స్వామి, ఏరుగొండ వేణుగోపాల్, పిట్టల రాజు, గోడిశాల శ్రీనివాస్, అంబటి ఎల్లస్వామి, సుంకరి భిక్షపతి, కుటుంబ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు శిక్షణ

నవతెలంగాణ-వర్ధన్నపేట

డీఆర్‌డీఎ ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాలు, సందేహాలపై శుక్రవారం ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వర్ధన్నపేట, గీసుకొండ మండలాల పరిధి లోని స్నేహ సంఘాల లీడర్లకు వరంగల్ (ఐఎంఎ) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డీఆర్‌డీవో కౌసల్యాదేవి పాల్గొని ప్రసంగించారు. కిశోర బాలికలకు వయసులో వచ్చే మార్పులతోపాటు సమాజంలో పురుషులతో సమానంగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించుటలో ఎదురయ్యే సమస్యలను ఎలా అధిగమించాలనే అంశాల పైన పలు సూచనలు చేశారు. ఈశిక్షణ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీవో రేణుకా దేవితో పాటు గీసుకొండ, వర్ధన్నపేట, మండలాల వీవోఏలు, కిశోర బాలికలు,సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఎస్వీఎస్‌లో టెక్నో కిస్ట్- 2024

ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఅంబర్ కిషోర్‌ఝా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండలో ప్రముఖ విద్యా సంస్థ ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్‌లో టెక్నో కిస్-24 ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చూపిస్తున్న ఇన్నోవేషన్, క్రియేటివిటీని అభినం దించారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిషన్స్, పోస్టర్స్, ఇన్నోవేషన్స్, ఐడియేషన్స్ వీక్షించి విద్యార్థులను ప్రోత్సహించారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో నైపుణ్యతను బయటకు తీసిన



వారమవుతామన్నారు. చదువుతోపాటు ఇంత మంచి వాతావరణాన్ని అందిస్తున్న కళాశాల యాజమాన్యం తిరుమలరావు, అధ్యాపకులను అభినందించారు. ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ తిరుమలరావు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసి పారిశ్రామికవేత్తలు ఆహ్వానించి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని తెలియజేశారు. మాకళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో ఉన్నతమైన స్థాయిలో ఉన్నారని, డాక్టర్లుగా, సినిమా యాక్టర్లుగా ఇంజనీర్లుగా ఎన్నో రంగాలలో స్థిరపడ్డారన్నారు. విద్యార్థులు ఈఅవకాశాలను సద్వినియోగ పరుచుకో వాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ట్రే యిని ఐపీఎస్ మనన్ బట్, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, డీఎస్పీ సైదులు, సీఐ రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సంఘం బలోపేతానికి అందరూ కృషి చేయాలి

టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్

నవతెలంగాణ-వరంగల్

సంఘం బలోపేతానికి అందరూ కృషి చేయాలని టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ అన్నారు. తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్ వరంగల్ జిల్లా కార్యవర్గ ఎన్నికలకు ముఖ్యఅతిథిగా టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ పాల్గొని మాట్లాడుతూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఉద్యోగులు ప్రతి ఒక్కరు టీఎన్జీవోస్ పిలుపు నిచ్చిన ఆపిలుపులో భాగస్వాములు కావాలని కోరారు. సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, ఎన్నికల అధికారి ఎర్ర ప్రగడ, గణేష్ రాజేశ్వర్‌రావు, సందీప్, సదయ్య, రాజేశ్వరచారి, తదితరులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని పరిచ యం చేశారు. తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ యూనిట్ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా వి.సందీప్, కార్యదర్శిగా కె.వీరస్వామి, కోశాధికారి కుశాల్ కుమార్, ఉపాధ్యక్షులు జి.సదయ్య, జి గీత,



సహాయ కార్యదర్శిగా ఎస్.రాజిరెడ్డి, ఇ.రజిత, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె.భాస్కర్, ప్రచార కార్యదర్శిగా ఆర్.సరస్వతి, కార్యవర్గ సభ్యులుగా జి.విద్య,శ్రీనివాసరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నెక్కొండ

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ మండలంలోని పలు గ్రామాలలో కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు బక్కి కుమారస్వామి , బక్కి శివకృష్ణ, డివిజన్ స్టూడెంట్ అధ్యక్షులు బక్కి స్వామి, సాంబశివరాజు, నాగారంలో మాల మహానాడు నాయకులు పొనకంటి యాకయ్య, పొనకంటి బుచ్చిరాములు, పొనకంటి స్వామి, దార్ల అనిల్, పొనకంటి కుమారస్వామిలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ - చెన్నారావుపేట

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన బోనగిరి హైమా అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. బాధిత కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.20వేలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి భాదితులకు అందించారు.ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోనగిరి స్వామి, లావుడ్య వెంకన్న, నాయకులు బోనగిరి సారయ్య, రాంచంద్రు, బాలు, పోతరాజు బాలు, లావుడ్యా శివ, రాజు, భూక్య నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగ పరచుకోవాలి



నవతెలంగాణ- నెక్కొండ

గ్రామాల్లో పాడి రైతుల కోసం పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని నెక్కొండ పశువైద్యాధికారి మమత అన్నారు. మండలంలోని బంజరుపల్లి గ్రామ ంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ శిబిరంనకు పశువైద్యాధికారి మమత హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈశిబిరంలో ఎల్ఎస్ఎ మురళి, గోపాలమిత్ర సూపర్‌వైజర్ కె. రఘువీర్, గోపాలమిత్రలు రావుల రాజు, రామరాజు, భిక్షపతి, పశుమిత్రలు కె.శారదా, బి.చిన్ని, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని పెద్దకోరుపోలు కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్లను ఎంఈఓ రత్నమాల శు క్రవారం పంపిణీ చేశారు. 149 మంది విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు గురుకుల ఇన్‌ఛార్జ్ గంగా మహేశ్వరి తెలిపారు. గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు చలికాలంలో చలిని తట్టుకునేందుకు దుప్పట్లను పంపిణీ చేశామన్నారు. ఉపాధ్యాయురాలు సరిత, తదితరులు పాల్గొన్నారు.

